بِسۡمِ اللّٰہِ الرَّحۡمٰنِ الرَّحِیۡمِ نَحۡمَدُہٗ وَنُصَلِّیۡ عَلٰی رَسُوۡلِہِ الۡکَرِیۡمِ وَعَلٰی عَبۡدِہِ الۡمَسِیۡحِ الۡمَوۡعُوۡدِ

وَلَقَدۡ نَصَرَکُمُ اللّٰہُ بِبَدۡرٍ وَّاَنۡتُمۡ اَذِلَّۃٌ

సంపుటి 1 | సంచిక 11

వార పత్రిక
బదర్
ఖాదియాన్
The Weekly BADAR Qadian TELUGU

వార్షిక చందా 300/–రూ॥

సంపాదకులు: సయ్యద్ రసూల్ నియాజ్

ఉపసంపాదకులు: ముహమ్మద్ అక్బర్

www.akhbarbadrqadian.in

10 షభాన్ 1437 హి.ఖ, 19 హిజ్రత్ 1395 హి.శ, 19 మే 2016

## అహ్మదియ్యా వార్తలు

సయ్యద్నా హజ్రత్ అమీరుల్ మువినీన్ అయ్యదహు తాలా బినస్రిహిల్ అజీజ్ అల్లాహ్ తాలా దయతో క్షేమంగానే యున్నారు. అల్‌హందులిల్లాహ్.

జమాఅత్ సభ్యులు హుజూరె అన్వర్ ఆయురారోగ్యము, ఉన్నత ఆశయాల సాధన, ప్రత్యేక రక్షణ కొరకు దుఆలు కొనసాగించ గలరు. అల్లాహ్ తాలా అనుక్షణం హుజూర్ ను రక్షించుచు సహాయ, సహకారాము అందించుగాక! (ఆమీన్)

చిరాఘ్ దీన్ తన మరణమునకు కొన్ని రోజుల ముందు ముబాహిలాతో కూడిన ఒకలేఖలో తన పేరును, నాపేరును వ్రాసి మా ఇరువురిలో ఏవరైతే అసత్యవంతులో వారిని నాశనం చేయమని అల్లాహ్ తాలాతో వేడుకోవడం జరిగినది. దేవుని అద్భుతశక్తి ఎంతో గొప్పది, అందుకే ఆ కాగితమును వ్రాయువారు వ్రాస్తూ ఉండగానే చిరాఘ్ దీన్ మరియు అతని ఇరువురు కుమారులు గత్తర వ్యాదితో ఆ రోజే మరణించడం జరిగినది. "ఫ అతబిరు యా ఉలిలిల్ అబ్‌సార్"

## ఉపదేశములు : హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం

"నా శిష్యుడైన చిరాఘ్ దీన్ జమ్ము వాస్తవ్యులు మత భ్రష్టతను స్వీకరించడంతో మన వ్యతిరేకులకు మరొకసారి ఆనందం కల్గినది. అతని మత భ్రష్టత్వం తరువాత దాఫి ఉల్ బలహ మరియు అహలుల్ ఇస్తిఫా సంచికలో దేవుని నుండి సందేశము పొంది అతడు దేవుని ప్రకోపానికి కారకుడైనాడు అనే దైవవాణిని ప్రచురించడంతో కేవలం నాతో గల శత్రుత్వం వలన కొందరు మౌల్వీలు అతనినితో మిత్రుత్వంను పెంచుకొనిరి. పైగా వారు "మినారతుల్ మసీహ్" నామముతో ఒక పుస్తకమును రచించి అందులో నన్ను దజ్జాల్‌గా పేర్కొనడం జరిగినది. అంతేగాకా తనను గూర్చి " నేను ఒక సందేశహరున్ని, నేను దేవుడు అవతరింపజేసిన వారిలో ఒకరిని, పైగా హజ్రత్ ఈసా నాకు ఒక కర్రను ఇచ్చినాడు, తద్వారా నేను ఆ కర్రతో దజ్జాల్‌ను (అనగా నన్ను) హతమార్చెదనని" తెలుపే ఒక దైవవాణిని కూడ ప్రచురించినారు. మినారతుల్ మసీహ్‌లో సుమారు సగ భాగం నేను దజ్జాల్ నని, నేను అతని హస్తములతో హతము చేయబడుదునని మాత్రమే వ్రాయబడి యున్నది. అంతేగాకా ఈ విషయాన్ని అల్లాహ్ తాలా మరియు హజ్రత్ ఈసా ఇరువురు చెప్పినట్లు కూడ తెలుపడమైనది. కాని చివరికి ఏమి జరిగినదో ప్రజలందరికి తెలియంది కాదు. 4 ఏప్రిల్ 1906లో గత్తర వ్యాది సోకడం వలన తన ఇరువురు కుమారులతో పాటు మరణించి నా భవిష్యవాణికి నిదర్శనముగా నిలిచిరి. చివరికి చాలా నిరుత్సాహంతో వారు తమ ప్రాణాలను వీడిరి, మరణమునకు కొన్ని రోజుల ముందు ముబాహిలాతో కూడిన ఒకలేఖలో తన పేరును, నాపేరును వ్రాసి మా ఇరువురిలో ఏవరైతే అసత్యవంతులో వారిని నాశనం చేయమని అల్లాహ్ తాలాతో వేడుకోవడం జరిగినది. దేవుని అద్భుతశక్తి ఎంతో గొప్పది, అందుకే ఆ కాగితమును వ్రాయువారు వ్రాస్తూ ఉండగానే చిరాఘ్ దీన్ మరియు అతని ఇరువురు కుమారులు గత్తర వ్యాదితో ఆ రోజే మరణించడం జరిగినది. "ఫ అతబిరు యా ఉలిలిల్ అబ్‌సార్". నాకు వ్యతిరేకంగా దైవవాణిలు అందుచున్నాయని వాగ్దానం చేయువారి మరియు నన్ను దజ్జాల్‌గా నిర్ణయించిన వారి పరిస్థితి ఇది. ఎవరు కూడ వారి ఈ దుస్థితిని గూర్చి ఆలోచించరు. చివరికి తెలుపునది ఏమనగా పాపం మౌల్వీ గార్లు చిరాఘ్ దీన్‌ను వెంట వేసుకున్నను వారు తమ లక్ష్యంలో విజయము సాధించలేక పోయిరి.

ఇతని తరువాత మరో చిరాఘ్ దీన్ తలెత్తడం మొదలు పెట్టాడు. అనగా డాక్టర్ అబ్దుల్ హకీం ఖాన్. ఈ వ్యక్తి కూడ నన్ను దజ్జాల్‌గా పేర్కొంటు గతంలో చిరాఘ్ దీన్ ప్రకటించుకున్నట్లు ఈ వ్యక్తి కూడ తనకు తాను సందేశహరులలో ఒకరిగా ప్రకటించుకున్నాడు. కాని గతంలో చిరాఘ్ దీన్‌కు నన్ను హతమార్చుటకు హజ్రత్ ఈసా కర్ర ఇచ్చినట్లు ఈ వ్యక్తికి కూడ కర్ర ఇచ్చాడా? లేదా? అనే విషయం మాత్రం నాకు ఇంకా అర్ధం కావడం లేదు. ఈ వ్యక్తి చిరాఘ్ దీన్ కన్న ఎక్కువ గర్వితుడు, పొగరుబోతు. అంతేగాక దూషించడంలో కూడ చిరాఘ్ దీన్‌ను మించిపోయాడు. అసత్యంలో అతనిని కూడ దాటవేసి చాలా ముందుకు వెళ్ళడం జరిగినది. ఈ పిడికెడు మట్టిగల చంచల మనస్తత్వపు వ్యక్తి యొక్క మత భ్రష్టతతో మన వ్యతిరేకులు వారికి ఒక సంపద లభించినట్లు చాలా సంతోషించారు. కాని వారు ఇంతగా సంతోషించే బదులు ఒక్కసారైన చిరాఘ్ దీన్‌ను గుర్తుచేసు కున్నచో ఎంత భాగుండును?. ఏ దేవుడైతే మన వ్యతిరేకుల ఆనంధాన్ని అనాధిగా వారి నుండి దూరం చేయుచున్నాడో, ఆ దేవుడే చిరాఘ్ దీన్ పరిణామమును గూర్చి తెల్పినట్లు నేడు కూడ అదే విధముగా రెండవ చిరాఘ్ దీన్‌గూర్చి అనగా అబ్దుల్‌హకీం పరిణామమును గూర్చి తెలిపినాడు. ఇందులో సంతోషించవలసిన విషయం ఏమున్నది, కొన్ని రోజులు వేచిఉన్నచో పరిణామము తెలిసి వచ్చును. ఆశ్చర్యకర విషయం ఏమిటనగా ఒక మూర్ఖుడు మత భ్రష్టుడైనందుకు ఇందులో ఇంతగా సంతోషించవలసిన అవసరం ఏమియున్నది?. మనపై అల్లాహ్ తాలా అనుగ్రహం ఉన్నందు వలనే ఒకవేళ ఒక్కడు తన దురదృష్ఠం కొలది మత భ్రష్టుడైనచో అతని స్థానంలో వేల సంఖ్యలో చేరుచున్నారు.

అన్నింటిని మించిన మరో విషయం ఏమిటనగా ఒకడు మత భ్రష్టుడైనంత మాత్రమున అతడు ఏ ధర్మము నుండి మతభ్రష్టుడైనాడో ఆ ధర్మము చెడ్డదని ఎలా నిర్ధారించగలము. హజ్రత్ మూసా (అ) కాలంలో కూడ అనేకులు మత భ్రష్టులైన విషయం మన వ్యతరేకులకు తెలియదా? మరల అనేక మంది దుర దృష్ఠవంతులు కూడ హజ్రత్ ఈసా (అ) కాలంలో భ్రష్టులైరి, అదే విధముగా అనేక మంది దుర దృష్ఠవంతులు, మూర్ఖులు కూడ మన ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం కాలంలో భ్రష్టులైరి. ముసల్మ కజ్జాబ్ కూడ ఆ భ్రష్టులలో ఒకడే కదా? అందుకే మతభ్రష్టుడైన అబ్దల్ హకీం భ్రష్టతవలన ఈ స్వచ్ఛమైన జమాఅత్ అసత్యమైనదని కేవలం మూర్ఖులు మాత్రమే భావించెదరు. హాఁ వీరు కేవలం కొన్ని రోజుల వరకే అసత్య సంతోషమును పొందెదరు.

ఈ అబ్దుల్ హకీం ఖాన్ తన పుస్తకములో నా నామమును ప్రస్తావించుతు ఈ విధముగా వ్రాసెను: అతను చేసిన మసీహ్ మౌవూద్ వాగ్దానమును ఒకవ్యక్తి తిరస్కరించెను, అప్పుడు అతనికి స్వప్నంలో ఆ తిరస్కరించిన వ్యక్తి గత్తరకు బలి అయ్యి మరణించినట్లు చూపించడం జరిగినది. మొత్తానికి అతడు గత్తర వలనే చనిపోయాడు. కాని నేడు స్వయంగా మరొకరు మతభ్రష్టుడై దూషించుచున్నాడు. చాలా దారుణమైన పదాలతో తిట్టుచున్నాడు. అసత్య ఆరోపణలు చేయుచున్నాడు. మరి నేడు గత్తర వ్యాది అంతరించి పోయినదా?.

హజ్రత్ ఈసా అలైహిస్సలాం నన్ను హతమార్చుటకు చిరాఘ్ దీన్‌కు ఒక కర్రను ఇవ్వడం జరిగినది. అర్ధం కాని విషయం ఏమిటంటే నా మీద అతని ఇంత కోపం, ఇంత పగ ఎందుకు గలదు? ఒకవేళ అతడు (ఈసా) చనిపోయినట్లు నేను ప్రకటించినందుకే ఇలా నాపై అతనికి కోపం వచ్చినచో అది సమంజసం కాదు. ఇది వారి తప్పుడు ఆలోచన. ఎందుకనగా అతడు మరణించినట్లు నేను ప్రకటించలేదు, ఏ శక్తి అయితే నాతో పాటు హజ్రత్ ఈసాను సృష్ఠించినదో అతడే దీనిని ప్రకటించెను. ఒకవేళ ఏవరికైన అనుమానం ఉన్నచో వారు ఈ సూక్తిని పరిశీలించుము."మా ముహమ్మదున్ ఇల్లా రసూల్ ఖద్ ఖలత్ మిన్ ఖబ్‌లిహి ర్రుసులు" మరల ఈ సూక్తిని కూడ గూర్తించుము, "ఫలమ్మా తవఫ్ఫైతని కున్‌త అంత ర్రఖీబా అలైహిం" అన్నింటికన్న ఆశ్చర్యకరమైన విషయం ఏమిటనగా ఎవరికైతే హజ్రత్ ఈసా నన్ను హతమార్చుటకు కర్రను ఇచ్చెను ఆ వ్యక్తియే హతమైపోతున్నాడు. ఇది చాలా వినూత్నమైన కర్ర. రెండవ చిరాఘ్ దీన్ అనగా అబ్దుల్ హకీం ఖాన్ కూడ నా మరణంను గూర్చి ప్రధమ చిరాఘ్ దీన్ వలే భవిష్యవాణి చేసెను. కాని అర్ధమైన విషయం ఏమిటనగా అతనికి కూడ ఈ కర్రను ఇవ్వడం జరిగినదా? లేదా?"

(హఖీఖతుల్ వహీ, రుహాని ఖజాయిన్ సంపుటి22, పుట 126–127)

జమీల్ అహ్మద్ నాసిర్, ప్రింటర్ పబ్లిషర్ గారు ఫజ్లె ఉమర్ ప్రింటింగ్ ప్రెస్ ఖాదియాన్‌లో ముద్రించి అఖ్బారె బదర్ ఖాదియాన్ కార్యాలయము నుండి ప్రచురించిరి. ప్రోపరైటర్, నిగ్రాన్ బదర్ బోర్డ్ ఖాదియాన్

**సంపాదకీయం :-**

**ఇప్పుడు నేను అహ్మదియ్య జమాఅత్ ఖలీఫాల దుఆల ఆమోద విశ్వాసభరిత సంఘటనలను ప్రస్తావింతును.**

హజ్రత్ ఖలీఫతుల్ మసీహుల్ అవ్వల్ రజియల్లాహు అన్హు తమ ఒక దర్స్‌లో ఇఖ్లాస్ అధ్యాయ విశ్లేషణలో ఇట్లు తెలిపిరి. "హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం మహిమలలో ఒకటి వారి దుఆల ఆమోదము. ఇందులో పోటీకి ప్రపంచ వ్యాప్త క్రైస్తవులు, ఆర్యులు, మొ॥ వారికి పదే పదే సవాలు విసరడమైనది. కాని వారికి పోటీగా నిలిచే అర్హత ఎవరికి లేదు. (జమీమా అఖ్బారె బదర్ : పుట 39)

గౌ॥ ఖాజీ గారు హజ్రత్ ఖలీఫతుల్ మసీహిల్ అవ్వల్ దుఆ ఆమోద సంఘటనల పరంపరలో ఒక సంఘటన ఇట్లు వ్రాసిరి. "లఖ్నో నివాసి షేఖ్ ముహమ్మద్ ఉమర్ గారు లాహోర్ మెడికల్ (కళాశాల)లో చదివేవారు. (తదనంతరం అహ్మదియ్య జమాఅత్‌లో వీరు డా॥ ముహమ్మద్ ఉమర్‌గా, వినమ్రులుగా, బాబూ అబ్దుల్ హమీద్ రైల్వే ఆడిటర్ గారి అల్లునిగా పేరు పొందిరి. ఆరంభము నుండే స్వతంత్ర స్వభావము కలిగి యుండిరి. ఎవరి ఎదుట మోకరిల్లే వారు కాదు. నమాజ్, ఉపవాసములలో క్రమం తప్పేవారు కాదు. తహజ్జుద్ కూడ చదివేవారు. అతిథి మర్యాదలు చేసేవారు, పేద రోగుల పాలిట సహానుభూతి చూపేవారు. దుఆ కొరకు హజ్రత్ ఖలీఫతుల్ మసీహుల్ అవ్వల్ సేవలో హాజరయ్యేవారు. మెడికల్, ఉపాధ్యాయులు, పెద్దలతో వారికి పడేదికాదు. ఏదో ఒక సాకుతో నన్ను ఫేయిల్ చేస్తారని వారు భావించేవారు. రెండు సం॥లు వరుసగా ఫెయిల్ చెయ్యగా ఉద్దేశపూర్వకముగానే హజ్రత్ ఖలీఫా అవ్వల్ భావాలను ఉద్రేకింపజేయుచు వారి సమావేశములో నన్ను ఉద్దేశించి స్పష్టమైన గట్టి పదములలో అవిశ్వాస తరహాలో ఇట్లనిరి. 'దేవుడు లేనే లేడు, వున్నా అతని శక్తి మెడికల్ పర్యవేక్షకుల ముందు నడవడం లేదు.'

హజ్రత్ మౌల్వీ గారు విని కనులు పైకి లేపి ఇట్లనిరి. "సరే". అనంతరం తమకు సంబంధించిన పనిలో నిమగ్నమైరి. అదే సం॥ ముహమ్మద్ ఉమర్ గారు ఉత్తీర్ణులై, డా॥ అయిరి. తరువాత ఏదో ఒక విధముగా ఈ విషయము నాకు చెప్పుటకు, ఏ ముఖముతో హాజరు కావాలని నా వద్దకు వచ్చిరి. సరే వేల్దాం పదా అని నేనన్నాను. కూర్చొనగానే ముహమ్మద్ ఉమర్ ఉత్తీర్ణులైనాడని అన్నాను. వారు రజియల్లాహు అన్హు వారినుద్దేశించి 'చూడుము నా శక్తిమంతుడైన దేవుని శక్తి ప్రదర్శనను' అని అనిరి. *(హయాతె నూరుద్దీన్ పుట 432, 433)*

హజ్రత్ సయ్యదహ్ మెహెర్ ఆపా రజియల్లాహు అన్హు హజ్రత్ ముస్లిహ్ మౌవూద్ దుఆకు సంబంధించిన ఒక సంఘటనను ఇట్లు వ్రాసిరి. "ఈ దుఆల ఆమోద వ్యక్తి వైభవమును నిరూపించు మరో సంఘటన ఇదే కాలమునకు చెందినది. దేశ విభజన తరువాత క్లిష్ట పరిస్థితులు ఎదురైనవి. ఇస్లాం శత్రుత్వములో పట్టా పొందిన వారు విడిచిపెట్టేవారు కాదు. కేవలము అహ్మదియ్యత్ శత్రుత్వము వలన చి॥ గౌ॥ మియా నాసిర్ అహ్మద్ (రహ్మ), మిర్జా షరీఫ్ అహ్మద్ రజియల్లాహు అన్హును బంధించనైనది. వారు వ్యాకులతకు గురి కావడం సహజమైన విషయము. నా కుమారుడు, నా సోదరుడు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంను నమ్మినందుకే బంధించబడినారను విషయములో వారు తృప్తి కలిగి యున్నారనుటలో సందేహము లేకుండెను. ముహమ్మద్ ముస్తఫా సల్లల్లాహు అలైహి వసల్లం ధార్మిక నాయకులు. ధార్మిక మార్గములో పరీక్ష కూడ అనివార్యమే. ఇది ప్రవక్తృత్వ సాంప్రదాయము కూడ.

వేసవి రోజులలో, రబ్వా వేడి వాతావరణములో ఇషా సమయమున మేము రోజువారిగా వరండాలో కూర్చొనియుంటిమి. పై అంతస్తు అయినను వేడిలో తగ్గుదల లేకుండెను. రాత్రి భోజనము మేము కలిసే భుజించుచుంటిమి. అప్పుడు వారు వేడి ప్రతాపం, దాని వలన వ్యాకులతను వ్యక్తపరిచిరి. అనుకోకుండా నా నోట ఇట్లు వెలువడెను. 'మియా నాసిర్ గారు (హజ్రత్ ఖలీఫతుల్ మసీహిస్సాలిస్ రహ్మహుల్లాహ్), మియా గారు (హజ్రత్ మిర్జా షరీఫ్ అహ్మద్ గారు రజియల్లాహు అన్హు) ఈ వేడిలో ఎలా యున్నారో ?అక్కడ (కారాగారములో) ఏ వసతులు యున్నాయో దేవునికే తెలుసు. సమాధానముగా వారిట్లనిరి. "అల్లాహ్ తఆలా వారిని కరుణించుగాక! వారి నేరము లేక పోవడమనే నేరములోనే బంధీలైరి. నా దేవునిపై నాకు పూర్తిగా నమ్మకము, విశ్వాసమున్నది. అతడు త్వరలోనే వారిని విడుదల చేయును."

ఆ తరువాత నేను చూచినదేమనగా వారి ముఖ రంగు మారిపోయినది. వారు ఇషా ప్రార్థన కొరకు నిలబడిరి. రోధనతో కూడిన ఆ దృశ్యమును నేను మరచిపోలేను. అప్పుడు నా కనులు చూచిన దాని స్థితిని వ్రాయలేను. ఆ రోధనలో బాధ, వ్యాకులత కూడ యుండెను. అందులో విశ్వాసము, సంపూర్ణ నమ్మక బహిర్గతము కూడ యుండెను. అందులో ప్రేమ, ఆప్యాయత స్థితులు కూడ యుండెను. ఇదే దృశ్యమును నేను తహజ్జుద్ సమయములో కూడ చూచినాను. హజ్రత్ ముస్లిహ్ మౌవూద్ రజియల్లాహు అన్హు దుఆలను గట్టి శబ్దముతో, ఎంతో నిరాడంబరత, రోధనతో యాచించుచుండిరి. వారి దుఆల రాత్రి మౌనములో ఎంత గట్టిగా యుండెననగా ఈ శబ్దమును మా ఇంటి చుట్టు ప్రక్కల పిల్లల గృహాలకు తప్పక చేరినది కావచ్చు.

పొద్దెక్కిన తరువాత తపాలా సమయము కాగానే అందినమొదటి టెలిగ్రామ్ హజ్రత్ మయా గారు, చి॥ నాసిర్ అహ్మద్ గారు విడుదలైనారను శుభవార్తతో వచ్చెను. ఎంత తొందరగా నా దేవుడు దుఆ ఆమోద సంకేతమును చూపెను. అల్‌హందులిల్లాహ్."

హజ్రత్ ఖలీఫతుల్ మసీహిస్సాలిస్ బహాయీలను ఉద్దేశించి ఇట్లనిరి. "బహాయీల నాయకుడు పవిత్ర ఖుర్ఆన్‌ను రద్దు చేసినచో నాతో దుఆల ఆమోద పోటీలో పాల్గొనుటకు సిద్ధముగా యున్నచో మైదానములో రావచ్చును. ఈ పోటీలో అల్లాహ్ తఆలా నా దుఆను వినునని అల్లాహ్ తఆలా నిరూపించును. ఎందుకనగా నేను నిజమైన, సజీవమైన ఇస్లాం ధర్మమును పాటించుచున్నాను." (అల్‌ఫుర్ఖాన్ రబ్వా మార్చి 1968 పుట 2)

కాని నేటి వరకు బహాయి నాయుకునికి మైదానములో వచ్చే ధైర్యము కలుగలేదు.

**హజ్రత్ ఖలీఫతుల్ మసీహుర్రాబె రహ్మహుల్లాహు తఆలా దుఆల ఆమోద సంఘటనలు.**

హజ్రత్ ఖలీఫతుల్ మసీహుర్రాబె రహ్మహుల్లాహు తఆలా 20 జూలై 1986 ఖుత్బా జుమాలో దుఆ ఆమోద ఫలితముగా ఒక మిత్రునికి మహిమాన్వితముగా కనుల ఆరోగ్యమును ప్రస్తావించుచు ఇట్లనిరి.

"ఢాకాకు చెందిన ఒక అహ్మదీ తన అహ్మదియేతర మిత్రుని గురించి ఇట్లు వ్రాసిరి. నేను వరుసగా లిటరేచర్ ఇచ్చుచుంటిని. క్యాసెట్లు కూడ వినిపించుచుంటిని. తద్వారా వారి హృదయము మారిపోయినది. జమాఅత్ లిటరేచర్‌తో వారికి అనుబంధము ఏర్పడినది. వారు ఉత్సాహముతో లిటరేచర్ అడిగి చదవడం మొదలు పెట్టిరి. ఇంతలోనే వారి కనులకు ఒక రకమైన వ్యాధి సోకినది. మీ కంటి చూపు పోవునని వైద్యులు సూచించిరి. ప్రపంచ వ్యాప్త విద్యానుసారము మీ కంటి చూపును రక్షించుటకు మాకెలాంటి సాధనము లభించడం లేదనిరి. ఈ అహ్మదియేతరుని విషయము ప్రజలకు తెలియగా ఇంకా అహ్మదియ్య జమాఅత్ పుస్తకములు తెప్పించి చదువమని అనసాగిరి. అహ్మదియ్య జమాఅత్ పుస్తకములు చదివినందున నీ కనులలో నరకము ప్రవేశించి నీ చూపును నాశనము చేసినది. అందుకు శిక్షగా నీకిది లభిస్తున్నది. వారీ విషయమును ఎంతో వ్యాకులతతో తన అహ్మదీ మిత్రునితో చేసెను. వారిట్లు సమాధానమిచ్చిరి. నీవు పూర్తి సంతృప్తితో యుండుము. నీవు కూడ దుఆ చేయుము, నేను కూడ దుఆ చేయుదును. మా ఇమామ్‌నకు కూడ దుఆ కొరకు వ్రాయుదును. అప్పుడు అల్లాహ్ తఆలా ఎలా శుభము కలిగించునో చూడుము. ఈ సంఘటన తరువాత కొన్ని రోజులలో వారి కనుల స్థితి మారిపోవడం మొదలైనది. చూస్తుండగానే పూర్తి చూపు తిరిగి వచ్చినది. రెండవ సారి వారు పరీక్ష నిమిత్తం వైద్యుల వద్దకు వెళ్లగా ఆ భయంకర వ్యాధి లక్షణము అసలు కనిపించడం లేదని అనిరి."

(జమీమా మాస పత్రిక ఖాలిద్ రబ్వా జూలై 1987)

హజ్రత్ ఖలీఫతుల్ మసీహుర్రాబె రహ్మహుల్లాహు తఆలా 25 జూలై 1986 ఖుత్బా జుమాలో ఇట్లనిరి.

"ఈరాన్ నుండి డా॥ ఫాతిమతుజ్జుహ్‌రా ఇట్లు వ్రాసిరి. నా ఏకైక కుమారుని కాలు బలహీనత వలన వ్యాధికి గురయ్యెను. రోజు రోజు స్థితి పడిపోయినది. తుదకు అతడు కుంటుకుంటూ నడవడం మొదలు పెట్టెను. వ్యాధుల నిపుణులకు చూపించబడెను. కాని నిర్ధారణ కాలేదు. వారు అతని ఆరోగ్యము గురించి నిరాశను వ్యక్తపరచిరి. నాకు అనుకోకుండా దుఆ గురించి ఆలోచన వచ్చెను. ఈ ఆలోచనతో నేను దుఆ చేసినాను. దుఆ కొరకు మీకు కూడ ఉత్తరము వ్రాసినాను. అల్లాహ్ తఆలా గొప్పతనము! వైద్యులు చికిత్స లేదని చెప్పిన రోగి అదే రోజు నుండి ఆరోగ్యము పొందడం ప్రారంభమయ్యెను. వైద్యులకు ఇతని వ్యాధి గురించి ఏమియును తెలియకపోయినందున వారు చికిత్స చేయలేక పోయిరి. ఆ రోజు నుండి చూస్తుండగానే చికిత్స చేయకున్నను మెరుగు కావడం మొదలైనది. ఈ ఉత్తరము వ్రాయుచున్న సమయమున అతడు పూర్తిగా ఆరోగ్యముగా యున్నాడు."

(జమీమా మాస పత్రిక ఖాలిద్ రబ్వా జూలై 1987)

హజ్రత్ ఖలీఫతుల్ మసీహుర్రాబె రహ్మహుల్లాహు తఆలా తమ ఒక ఉపన్యాసములో దుఆ ఆమోదమునకు చెందిన అత్యంత విశ్వాస భరిత, స్ఫూర్తిదాయక, మహిమాన్విత సంకేతము గల సంఘటనను ఇట్లు ప్రస్తావించిరి.

"ఘానాకు నేను చేరినప్పుడు క్రైస్తవ ధర్మమునకు చెందిన అక్కడి ఒక చీఫ్ నానా ఏజేఫో గారు మొదటి రాత్రి నన్ను కలవడానికి వచ్చిరి. నమాజ్ తరువాత సమావేశములో నేను ప్రత్యక్షముగా మీ చేతిపై బైఅత్ చేయాలని కోరిరి. నేను మురబ్బి గారితో కారణము అడగగా వారు వినిపించిన విషయము నేను మీకు తెలిపెదను. వీరొక ప్రత్యేకమైన అగ్ని పూజ చేసే కుటుంబమునకు చెందినవారు. వీరిలో చాలా ఆచారాములు, ఘోర అనుమానములు యున్నవి. వీరి భార్య గర్భము ప్రతి సారి వృధా అయ్యేది. ఎప్పుడు కూడ గుడువు పూర్తి అయ్యేది కాదు. ఈ బాధను వారు క్రైస్తవ

(మిగతా భాగము 8 వ పేజిలో చూడగలరు)

# జుమా ప్రసంగము

పవిత్ర ఖుర్ఆన్‌లో అనేక చోట్ల నమాజ్‌లు చదువవెనని సూచించడమైనది, ఒకచోట నమాజ్‌ల రక్షణ గూర్చి ఆజ్ఞ ఉన్నచో, మరో చోట క్రమం తప్పకుండ సల్పవలెననే ఆజ్ఞా గలదు. మరోకచోట నిర్ణయిత సమయంలో చదువవలెననే ఆజ్ఞా గలదు. మరియు ఒక విశ్వాసి ఆచరించుటకు ప్రతి నమాజ్‌ల సమయాలను తెలుపడమైనది. వాటి ప్రకారమే నమాజ్‌లు సల్పుటకు తప్పకుండ ప్రయత్నించాలి.

"మీరు అల్లాహ్ తాలాను ఆరాధించుటయే మీ జన్మోద్దేశము అని అల్లాహ్ తాలా తెల్పినాడు, కాని ఏవరైతే ఈ నైతిక, స్వాభావిక లక్ష్యయాన్ని వీడి జంతువుల వలే తిని త్రాగడం, నిద్రించడమునే తన జీవిత లక్ష్యము అని భావించెదరో వారు అల్లాహ్ తాలా అనుగ్రహం నుండి దూరం అవుతారు. అలాంటి వారి పట్ల అల్లాహ్ బాధ్యత లేదు".

మస్జిద్‌కు సమీపంలో ఉన్నవారు వారి వారి మస్జిద్‌లలో లేదా నమాజ్ కేంద్రాలలో క్రమం తప్పకుండా నమాజ్‌లు సల్పుటకు వెళ్ళాలి. ముఖ్యంగా ఫజర్ నమాజ్‌కు వెళ్ళాలి. కేవలం ఇక్కడే కాదు. ప్రపంచములోని అన్ని దేశాలలో మస్జిద్‌లను జనవాసాలను చేయుటకు కృషి చేయవలెను.

ఆరోగ్యము ఉన్నచో అన్నిఉన్నట్లే అని ఎవరైన భావించినచో తప్పు, అల్లాహ్ తాలా అనుగ్రహమే ముఖ్యం. లేదా ఈ పనులు చేస్తే ఆరోగ్యాముగా ఉంటాము, లేదా అనారోగ్యానికి గురి అవుతాము లేదా ఫలాన మందు వేసుకుంటే జబ్బు తగ్గుతుందని భావించడం కూడ తప్పు. ఇవన్ని అల్లాహ్ తాలా ఆజ్ఞాతోనే పని చేయును. అల్లాహ్ ఆజ్ఞా లేనిచో ఇవి ఏవియు పని చేయవు.

"ప్రపంచ కార్యాలయాలలోనే ఈ జీవితమంతయు గడినచి పోయినచో పరలోకానికి ఏం మిగులును? మనిషి అనుక్షణం, ప్రతి శ్వాస ప్రపంచ పంపాధన కొరకే వెచ్చించినచో పరలోకమునకు ఏమి ప్రోగు చేయును." తహాజ్జుద్‌లో లేచి భక్తి శ్రద్దలతో చదువండి. ఉధ్యోగము వలన మధ్యస్థ సమయంలోని నమాజ్‌లకు ఆటంకము ఏర్పడుతుంది. అల్లాహ్‌తాలాయే మన ఆహార ప్రధాత.

**సయ్యద్నా అమీరుల్ ముమినీన్ హజ్రత్ మిర్జా మస్రూర్ అహ్మద్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ క్రీ.శ. 15 ఏప్రిల్ 2016 ( 15 షహాదత్ 1395 హి.షు) తేదీన మస్జిద్ బైతుల్ ఫుతూహ్, లండన్‌లో ప్రసంగించిన ఖుత్బా జుమా.**

أَشْهَدُ أَنْ لَّا إِلٰهَ إِلَّا اللّٰهُ وَحْدَهُ لَا شَرِيكَ لَهُ وَأَشْهَدُ أَنَّ مُحَمَّدًا عَبْدُهُ وَرَسُولُهُ
أَمَّا بَعْدُ فَأَعُوذُ بِاللّٰهِ مِنَ الشَّيْطٰنِ الرَّجِيمِ - بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيمِ
اَلْحَمْدُ لِلّٰهِ رَبِّ الْعَالَمِيْنَ ۔ اَلرَّحْمٰنِ الرَّحِيْمِ ۔ مٰلِكِ يَوْمِ الدِّيْنِ ۔
اِيَّاكَ نَعْبُدُ وَاِيَّاكَ نَسْتَعِيْنُ ۔ اِهْدِنَا الصِّرَاطَ الْمُسْتَقِيْمَ ۔
صِرَاطَ الَّذِيْنَ اَنْعَمْتَ عَلَيْهِمْ غَيْرِ الْمَغْضُوْبِ عَلَيْهِمْ وَلَا الضَّآلِّيْنَ ۔

పవిత్ర ఖుర్ఆన్‌లో అనేక చోట్ల నమాజ్‌లు చదువవెనని సూచించడమైనది, ఒకచోట నమాజ్‌ల రక్షణ గూర్చి ఆజ్ఞ ఉన్నచో, మరో చోట క్రమం తప్పకుండ సల్పవలెననే ఆజ్ఞా గలదు. మరోకచోట నిర్ణయిత సమయంలో చదువవలెననే ఆజ్ఞా గలదు. మరియు ఒక విశ్వాసి ఆచరించుటకు ప్రతి నమాజ్‌ల సమయాలను తెలుపడమైనది. వాటి ప్రకారమే నమాజ్‌లు సల్పుటకు తప్పకుండ ప్రయత్నించాలి. మొత్తమునకు నమాజ్‌లు సల్పుట వాటి ప్రాముఖ్యతను గూర్చి అల్లాహ్ తాలా ఒక విశ్వాసికి పదే పదే శ్రద్ద చూపించడం జరిగినది. అన్నింటిని మించి మానవ జన్మోద్దేశము కూడ ఆరాధనయే నని తెలుపుతు అల్లాహ్ తాలా ఇలా సెలవిచ్చాడు, "వమా ఖలఖ్‌తుల్ జిన్నా వల్ ఇన్‌సా ఇల్లా లియాబుదూన్" అనగా మానవులను, జిన్నాతులను కేవలం నా ఆరధన కొరకే సృష్టించాను (అజ్జారీయాత్:57) , కాని మానవుడు ఈ లక్ష్యయాన్ని గుర్తించక దీనిని నుండి దూరంగా ఉన్నాడు.

ఒకచోట హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇలా ఉపదేశించిరి:

"మీరు అల్లాహ్ తాలాను ఆరాధించుటయే మీ జన్మోద్దేశము అని అల్లాహ్ తాలా తెల్పినాడు, కాని ఏవరైతే ఈ నైతిక, స్వాభావిక లక్ష్యయాన్ని వీడి జంతువుల వలే తిని త్రాగడం, నిద్రించడమునే తన జీవిత లక్ష్యము అని భావించెదరో వారు అల్లాహ్ తాలా అనుగ్రహం నుండి దూరం అవుతారు. అలాంటి వారి పట్ల అల్లాహ్ బాధ్యత లేదు".

(మల్ఫూజాత్ సంపుటి1, పుట 182. ఎడిషన్ 1985)

కావున ఒక విశ్వాసాన్ని ప్రకటించువారు తమ సర్వ ప్రయత్నాలతో, శ్రద్దతో ఈ లక్ష్యయాన్ని పూర్తి చేయుటకు కృషి చేయాలి, తద్వారా అల్లాహ్ తాలా అనుగ్రహ వారసుడై అతని కారుణ్యాన్ని పొందాలి.

ఈ ఆరాధనల ఉద్దేశము ఎలా పూర్తి అవుతుంది?. ఇందుకై ఇస్లాం మనలను ఐదు పర్యాములు నమాజ్‌లు చేయమని ఆజ్ఞా పించుచున్నది. ఒక హదీస్ ఉల్లెఖనంలో ఇట్లు గలదు, నమాజ్ ఆరాదనల సారము. కావున మనము ఆ సారాన్ని పొందినప్పుడే ఆరాధన లక్ష్యయాన్ని పూర్తి చేయగలము. ఈ కాలపు ఇమాంను విశ్వసించడం మన అదృష్టం. వారు ఆరాధానల సరైన పద్దతులను, దాని అంతర్యాన్ని మరియు ఆ ఆరాధనల ఆవశ్యకతలను మనకు నేర్పినారు. వారు తమ జమాఅత్‌కు వివిధ సందర్భాలలో పదే పదే నమాజ్‌లు చేయమని సూచించారు. దాని వివరణలు, భాగాలు తెల్పినారు. తద్వారా మనము మన నమాజ్‌ల విశిష్టతలను అర్ధం చేసుకొని వాటి పట్ల ఆసక్తి కనబర్చుతు, వాటిని సుందరముగా తీర్చిదిద్దుటకు కృషి చేయాలి.

నమాజ్‌ను గూర్చిన హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఉపదేశాలను ఇప్పుడు నేను మీ ముందు ప్రవేశపెడుతాను: కొన్ని సందర్భాలలో వాతవరణ తీవ్రత లేదా రాత్రులు చిన్నవైనందున ముఖ్యంగా ఫజర్ నమాజ్‌లో అలసత్వం జరుగుతుంది. సాధారణంగా ప్రజలు జోహర్, అసర్ నమాజ్‌లు కలిపి చదువుతారు. లేదా కొన్ని సార్లు పని ఎక్కువై నందువలన నమాజ్‌లు చదువనివారిని కూడ నేను చూసాను. వాతవరణ తీవ్రత, నిద్రలేమి వలన, పనిలో నిమగ్నమవడం వలన ప్రజలు నమాజ్‌లను వదిలి వేయుదురు. మరి కొందరు తాము మూడు నమాజ్‌లు కలపి చదివినామని తెల్పుతుంటారు. ఈ దేశాలలో ప్రస్థుతం నమాజ్‌ల సమయములు వేగంగా వెనక్కి వస్తున్నాయి, కావున ఇప్పుడు ఫజర్ నమాజ్‌లో ఒకటి లేదా అర వరస తగ్గుటను గమనించవచ్చును. ఒక్కొక సారి బయటి నుండి వచ్చేవారి వలన సంఖ్య పేరుగుతుంది. కాని ఇటువైపు శ్రద్ధ చూపాలి. మస్జిద్‌కు సమీపంలో ఉన్నవారు వారి వారి మస్జిద్‌లలో లేదా నమాజ్ కేంద్రాలలో క్రమం తప్పకుండా నమాజ్‌లు సల్పుటకు వెళ్ళాలి. ముఖ్యంగా ఫజర్ నమాజ్‌కు వెళ్ళాలి. కేవలం ఇక్కడే కాదు. ప్రపంచములోని అన్ని దేశాలలో మస్జిద్‌లను జనవాసాలను చేయుటకు కృషి చేయవలెను. అధికారులు, జమాఅత్ సేవకులు మరియు జీవిత అంకితులు ఇటుగా ప్రత్యేక దృష్టి సారించినచో నమాజ్‌లలో పాల్గొనే వారి సంఖ్య చాలా వరకు పెరుగుతుంది.

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం నమాజ్‌లను క్రమం తప్పకుండా విధిగా చదువమని ఒక చోట ఒక సమావేశంలో ఇలా తెల్పిరి,

"క్రమం తప్పకుండా విధిగా నమాజ్‌లు సల్పుము. కొందరు ఒకే నమాజ్ సల్పుతారు, వారి నమాజ్‌లు మినహాయించబడవని గుర్తుంచుకోవాలి.

సందేశహరులకు , ప్రవక్తలకు కూడ మినహాయింపు ఇవ్వలేదు. ఒక హదీసులో ఇలా కలదు. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం వద్దకు ఒక నూతన ముస్లిం వర్గీయులు వచ్చి మాకు నమాజ్‌ల నుండి మినహాయింపు కల్పించమని విన్నవించుకొనిరి, (పనుల వలన మాకు సమయం లభించదు, కావున నమాజుల నుండి మినహాయింపు కల్పించగలరు) అందుకు ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఏ ధర్మములో ఆచరణ ఉండదో అది ధర్మము కాదని సెలవిచ్చారు. అందువలన ఈ విషయాన్ని భాగా గుర్తుంచుకొని అల్లాహ్‌తాలా ఆదేశాలపై ఆచరించుము. భూమ్యాకాశాలు అతని ఆజ్ఞాతోనే స్థిరంగా ఉంటాయి ఇది కూడ అల్లాహ్ తాలా యొక్క ఒక చిహ్నము. నైతికంగా విజ్ఞాన శాస్త్రానికి ఆకర్షితులైనవారు ప్రకృతి ధర్మమే ఆచరణయోగ్యమని అంటారు, ఎందుకనగా ఆరోగ్య రక్షణ పద్ధతులను అనుసరించినచో దైవ నిష్ఠత, పవిత్రతో ఏమి లాభం చేకూరుతుంది?. (ప్రాపంచీకులు ప్రపంచ అనేక పద్ధతులను అనుసరించాలని, ఆరోగ్యము కొరకు వీటిని పాటించాలని, వాటిని పాటించనిచో అనారోగ్యమునకు గురి అవుతామని. అప్పుడు దైవ నిష్ఠత, పవిత్రత ఎలా సాధ్యమగును?. కేవలం దైవ నిష్ఠతతోనే ఏం లాభం?) హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇలా తెల్పినారు, గుర్తుంచుకోవలసిన విషయం ఏమనగా కొన్ని సందర్భాలలో మందులు పని చేయవు. ఆరోగ్యరక్షణ ప్రణాళికలు కూడ పని చేయవు. నైపుణ్యంగల వైద్యుడు కూడ ఒక సందర్భములో పనికి రాడు. మందులు కూడ ప్రభావితం చూపవు. కాని ఒకవేళ అల్లాహ్ తాలా కోరుకున్నచో ఆ రోగము ఎలాంటి ఔషదములు లేకుండానే స్వస్థత పొందును, ఇది కూడ అల్లాహ్ తాలా యొక్క చిహ్నాలలో ఒక చిహ్నము. (మల్ఫూజాత్ సంపుటి 1, పుట 263, ఎడిషన్ 1985)

ఆరోగ్యము ఉన్నచో అన్ని ఉన్నట్లే అని ఎవరైన భావించినచో తప్పు, అల్లాహ్ తాలా అనుగ్రహమే ముఖ్యం. లేదా ఈ పనులు చేస్తే ఆరోగ్యాముగా ఉంటాము, లేదా అనారోగ్యానికి గురి అవుతాము లేదా ఫలాన మందు వేసుకుంటే జబ్బు తగ్గుతుందని భావించడం కూడ తప్పు. ఇవన్ని అల్లాహ్ తాలా ఆజ్ఞాతోనే పని చేయును. అల్లాహ్ ఆజ్ఞా లేనిచో ఇవి ఏవియు పని చేయవు. ఎవరి ఆజ్ఞాతో ఇవన్నియు పనిచేయుచున్నాయో మనము అతని ఆస్థానంలోనే మ్రోకరిల్లుచూ, అతనిని ఆరాధించుచు, అతనితోనే సంబంధము ఏర్పర్చుకోవలసిన అవసరం గలదు. నమాజ్‌లు మన జీవిత లక్ష్యాన్ని పూర్తి చేయుచూనే మనలను ఆపదల కష్టాలనుండి రక్షించుతాయి. ఎలా అనగా కొన్ని పనులు చూడడాని చాలా అసాధ్యముగా కనిపించును, కాని అల్లాహ్ తాలాతో అనుబంధము ఉన్నచో మరియు అతని సన్నిదిలో మ్రోకరిల్లినచో ఆ పనులు చాలా సులభంగా పూర్తి అవుతుంటాయి. కావున ఏదైన అల్లాహ్ తాలా ఆజ్ఞాతోనే జరుగుతుంది, అందువలనే అల్లాహ్ తాలా అనుగ్రహంను ఎక్కువగా పొందుటకు కృషి చేయాలి.

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం మరోక చోట ఇలా తెల్పిరి:

అల్లాహ్ కోరుకొనునదే చేయును, ఇదే సత్యము. నిర్మానుష స్థలంను జనవాసాలుగా, జనవాసాలను నిర్మానుషంగా చేయును. బాబుల్ నగారాన్ని ఏమి చేసాడో గమనించగలరు. మానవుడు దేనినైతే జనవాసంగా మార్చాలని ప్రణాళికలు వేసాడో, అచట అల్లాహ్‌తాలా ఆహార కొరతతో దానిని నిర్మానుషమైనదిగా, గ్రుడ్ల గూబల స్థావరంగా మార్చినాడు. మరియు ఏ ప్రాంతాన్ని అయితే మానవుడు నిర్మానుషంగా ఉండాలని కోరుకున్నాడో ఆ ప్రాంతము నేడు ప్రపంచ ప్రజా వేధికగా రూపుద్దికొన్నది. (అదియే ఖాన కాభా) అల్లాహ్ తాలాను విస్మరించి ప్రాపంచిక ప్రణాళికలపైనే ఆధారపడుట తెలివితక్కువ తనంగా భావించవలెను. నవజీవానాన్ని పొందినట్లు తెలిసేలా తమ జీవితాన్ని మార్చుకొనుము. అధికంగా క్షమాపణలు కోరుకొనుము. ప్రపంచము పనులలో ఎక్కువగా నిమగ్నం అయినందున తీరిక లేని వారు అందరి కన్న ఎక్కువగా బయపడాలి. (తమకు ప్రపంచ పనులు ఎక్కువగా ఉన్నాయి. నమాజ్‌లు చేయుటకు, ఆరాధంచుటకు సమయం లేదనేవారు అందరికన్న ఎక్కువగా భయపడాలి.) ఉద్యోగులు అల్లాహ్ విధులను అధికంగా వదిలివేయుదురు, అందువలన గత్యంతరం లేనప్పుడు వారు జోహర్ , అసర్ మరియు మఘ్‌రిబ్, ఇషా నమాజ్‌లు కలిపి చదువచ్చును. వారు(అ.స) ఇలా తెల్పిరి. "నమాజ్ చదువటకు అధికారులను అనుమతి అడిగినచో వారు అనమతిని ఇస్తారని కూడ నాకు తెలుసును". (మనషి తాను పని చేసే చోట, ఉద్యోగం చేసే చోట పై అధికారులపై మంచి అభిప్రాయం ఉన్నచో వారిని నమాజ్‌లకు అనుమతి కోరినచో వారు నమాజ్‌లు చేయుటకు అనుమతిస్తారు.) ఈ విషయంలో పై అధికారుల నుండి క్రింది అధికారుల వరకు ప్రత్యేక సూచనలు కూడ అందుచున్నాయి. (కొన్ని చోట్ల సూచనలు చేయుచున్నారు.) నమాజ్ పట్ల అనవసర సాకులు వేతుకుట ఆత్మ వంచన తప్ప మరొకటి కాదు. అల్లాహ్ తాలా హక్కుల పట్ల, దాసుల హక్కుల పట్ల దౌర్జన్యం గాని, హద్దులు గాని మీరకండి. తమ విధులను అత్యంత నిజాయితితో నెరవేర్చండి.

(మల్ఫూజాత్ సంపుటి 1, పుట 265, ఎడిషన్ 1985)

వారు అలైహిస్సలాం మనతో కేవలం నమాజ్‌లే గాకా ఇంకా ఎక్కువగా ఆశించుచున్నారు. నఫిల్ తహజ్జుద్, నమాజ్‌ల పట్ల దృష్టి సారించవలెనని ఇలా లెల్పుచున్నారు.

"ప్రపంచ కార్యాలయాలలోనే ఈ జీవితమంతయు గడినచి పోయినచో పరలోకానికి ఏం మిగులును? మనిషి అనుక్షణం, ప్రతి శ్వాస ప్రపంచ సంపాధన కొరకే వెచ్చించినచో పరలోకమునకు ఏమి ప్రోగు చేయును. తహజ్జుద సమయంలో లేచి భక్తి శ్రద్ధలతో నమాజ్ చదువండి. ఉద్యోగము వలన మధ్యస్థ సమయంలోని నమాజ్‌లకు ఆటంకము ఏర్పడుతుంది. అల్లాహ్‌తాలాయే మన ఆహార ప్రధాత. నమాజ్‌లను నిర్ణయిత సమయంలోనే చదువవలెను. ఒక్కొకసారి జోహర్, అసర్, కలపి చదువచ్చును, బలహీనులు ఉంటారని అల్లాహ్ తాలాకు తెలుయును. అందుకే ఈ అవకాశమును కల్పించినాడు. ఇది మూడు నమాజ్‌లకు వర్తించదు. ఉద్యోగాంశాలలో, ఇతర అంశాలలో ప్రజలు సాధారణంగా శిక్షించబడుతారు, అల్లాహ్ తాలా కొరకు బాధను అనుభవించినచో ఎంతో ఉత్తమము.

(మల్ఫూజాత్ సంపుటి1, పుట 6, ఎడిషన్ 1985)

ప్రపంచ ఉద్యోగాల్లో మరియు కార్యాలయాలలో ప్రజలు శిక్షించబడుతారు. ఇబ్బందులను భరించుతారు. అల్లాహ్ తాలా కోసం నమాజ్ కై కొన్ని సార్లు ఇబ్బందులను అనుభించినచో లాభమే కదా! అని విశ్వాసి ఎల్లప్పుడు గుర్తుంచుకోవాలి. ఇప్పుడు రాత్రులు చిన్నవిగా ఉంటున్నాయి, చిన్న రాత్రులలో నమాజ్ ఖజా చేయుటకు లేదా వదులటకు కారణం కాకుడదు. ప్రాపంచ పనులలో మునుగుట నమాజ్‌కు అడ్డు కాకుడదు. ఈ విధముగా ఎల్లప్పుడు మనలను మనం సమీక్షించుకోవలసిన అవసరం ఎంతైన గలదు.

మనలో అనేక మంది నమాజ్‌లను ఒకవిధిగా భావించి చదువుతారేగాని, దాని వాస్తవికతను సరిగా గుర్తించలేరు. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఈ విషయమునే ఒక చోట ఇలా తెల్పినారు.

"నమాజ్ అనగా ఏమిటి? అది ఒక ప్రత్యేకమైన దు:ఆ కాని ప్రజలు దీనిని రాజుల పన్నుగా భావించుచున్నారు. పన్ను కావునే బలవంతగా చెల్లించుచున్నారు లేదా సల్పుచున్నారు. అల్లాహ్ తాలాకు ఆ అవసరం ఏమిటి? అని అవివేకులు ఆలోచించుట లేదు. " ఆ స్వయం పోషకునికి మానవ స్మరణ, ఆరాధన అవసరం ఏమిటి? ఇందులో మానవునికే లాభము గలదు. ఇలా అయనచో వారు తమ లక్ష్యయాన్ని చేరుకో గల్గుతారు. మరల ఇలా తెల్పినారు: నాకు ఈ రోజులలో ఆరాదనల, దైవభీతి, మరియు నిజాయితిలపై ప్రేమ లేకపోవుటను చూసినచో చాలా బాధ కల్గుతున్నది. ఇందుకు సాంప్రధాయ విషప్రభావమే కారణం. అందువలనే అల్లాహ్ ప్రేమ వారిలో చల్లబడుచున్నది. మరియు ఆరాధనలలో రావలసిన అనుభూతి మాదుర్యం, రావటం లేదు. అల్లాహ్ తాలా ఒక విశిష్ఠ అనుభూతని, మాదుర్యాన్ని కల్పించని వస్తువు ఏది ప్రపంచములో లేదు. " మరల ఇలా తెల్పినారు: ఒక వ్యాది గ్రస్థుడు ఏవిధముగానైతే రుచి కరమైన . శ్రేష్ఠమైన ఆహారమును ఆస్వాదించలేడో దానిని...... భావించుతాడో, అనారోగ్యము వలన కొన్నిసార్లు నోరు చెడిపోతుంది. అలాగే అల్లాహ్ ఆరాధనలలో రుచి మాదుర్యాన్ని పొందనివారు తమ (ఆద్యాత్మిక) వ్యాదిపై జాగ్రత పడాలి. ఎందుకనగా నేను ఇంతకు ముందు తెల్పినట్లు అల్లాహ్ తాలా ప్రపంచములోని ప్రతి వస్తువులోను ఒక అనుభూతిని కల్పించినాడు. అల్లాహ్ తాలా మానవున్ని ఆరాధన కోసమే సృష్ఠించి, అందులో ఒక అభిరుచిని, అనుభూతిని ఏర్పాటు చేయక పోవుట అసాధ్యము. అల్లాహ్ తాలా మానవున్ని తన ఆరాదన కొరకే సృష్ఠించానని తెల్పుతు దానిలో మాదుర్యాన్ని ఏర్పాటు చేయలేదా? మరల ఇలా తెల్పినారు: అభిరుచి, అనుభూతి ఉన్నాయి, కాని దానిని ఆస్వాదించేవారు కావాలి, ఆ అనందాన్ని పొందేవారు కావాలి. అల్లాహ్ తాలా మరల ఇలా తెల్పినాడు: " వమా ఖలక్‌తుల్ జిన్నా వల్ ఇన్‌సా ఇల్లా లి ఆబుదూన్" వ హ న వు న్ని ఆరాధన కొరకే పుట్టించినచో ఆ ఆరాధనలలో అత్యున్నంత స్థాయిలో సంతోషం, మాదుర్యమును ఏర్పాటు చెయ్యాలి. దీనిని మనము నిత్య

అనుభవాలలోను గమనించ వచ్చును. అల్లాహ్ తాలా ప్రతి పనిలోను ఆనంధాన్ని, సంతృప్తిని ఏర్పాటు చేసినాడు. మనము నిత్యం ఈ విషయాన్నే గమనించాలి. మరల ఇలా తెల్పినారు" ఉదాహారణకు మానవుని కొరకు సృష్టించిన ధాన్యము నిత్యం తినే త్రాగే పదార్థాలలోను ఒక మాదుర్యాన్ని పొందుచున్నామా ? లేదా?" మంచి ఆహారాన్ని వండినప్పుడు చాలా రుచిగా ఉంటుంది. ఆ రుచి కమ్మదనాన్ని ఆస్వాదించెందుకు వారి నోటిలో నాలుకా లేదా? మానవుడు అంధమైన వృక్ష, జడ పదార్థాలు మరియు జంతువులను చూసి ఆస్వాదించుట లేదా? ఆహారాన్ని అస్వాదించుతారు. ఏదైన అందమైన దానిని చూసినప్పుడు కళ్ళతో ఆ సౌంధర్యాన్ని ఆస్వాదించుతారు. మనసుకు ఆనంధాన్ని కల్గించే, వినసొంపైన శబ్దాలతో వారి చెవులు సురక్షితంగాలేవా? అల్లాహ్ తాలా చెవులను ఇచ్చినాడు. అవి మదురస్వరాలు విన్నప్పుడు మనసు పులకరించుతుంది. అలాంటప్పుడు ఆరాధనలలో ఒక అనుభూతి మాదుర్యం లేవు అనడానికి ఏదైన చిహ్నము ఉన్నదా? అల్లాహ్ తాలా సృష్టించిన వీటి అన్నింటిలో ఒక సంతృప్తి, సంతోషాన్ని కల్పించినప్పుడు. ఆరాధనలో అది లేకపోవుట ఎలా సాధ్యమౌతుంది. నిశ్చయంగా అల్లాహ్ తాలా ఆరాధనలోను మాదుర్యాన్ని ఏర్పాటు చేసినాడు అని అనటానికి ఇవన్ని చిహ్నాలే. " ఇలా తెల్పుతున్నాడు. మేము స్త్రీ, పురుషులను జంటగా సృష్టించి, పురుషునికి స్త్రీ పట్ల వ్యామోహాన్ని కల్పించినాము. వారి కలయికలో ఎలాంటి బలవంతము లేదు. ఒక తృప్తిని ఏర్పాటు చేసినాడు. మనుషులను సృష్టించడమే అల్లాహుతాలా ఉద్దేశం. అందుకొరకే స్త్రీ పురుషుల మధ్య సంబంధాలు ఏర్పాటు చేసి, వారి ఇరువురిలో ఒక అనుభూతిని ఏర్పాటు చేసినాడు. అనేక మంది అవివేకులకు అది లైంగిక కోరిక తీర్చుకొను మార్గముగా భావించిరి ప్రపంచ ప్రియులు దీనినే తమ లక్ష్యయమని భావిస్తారు. కావున ఆరాధన భారము, పన్ను కాదు. దీనిలోను ఒక సంతోషం, అనుభూతి కలదు. ఇది ప్రపంచ సమస్త అనుభూతుల మానవ సర్వ కోరికలన్నింటి కంటే గొప్పది, మరియు ఉన్నతమైనదని గుర్తుంచుకొనవలయును. వ్యాధిగ్రస్తుడు ఏ విధంగానైతే మంచి ఆహారం, రుచిని ఆస్వాదించలేడో అదే విధంగా అల్లాహు ఆరాధనలోని అనుభూతిని పొందలేని మానవుడు కూడా దురదృష్టవంతుడే.

(మల్ఫూజాత్ సంపుటి1, పుట 159,160)

అనగా అతడు ఒక రోగితో సమానమే. అనారోగ్యము వల్ల ఒక రోగి మంచి ఆహారాన్ని కూడా తన నోరు చేదుగా ఉన్నందు వల్ల ఇష్టపడడు. దాని రుచిని పొందలేడు. అయితే ఆ ఆహారం విషయపూరితమైనది కాదు. తన జబ్బు వల్ల రుచిని పొందలేకపోతున్నాడు. మానవుడు నమాజ్, ఆరాధనల్లో ఒక మధురానుభూతిని పొందలేదంటే అల్లాహుతాలా వాటిలో ఆ అనుభూతిని సంతృప్తిని కలిపించలేదని అర్థం కాదు. అతడు కల్పించినాడు. కానీ మానవుని అనారోగ్యం వల్ల అనాసక్తి వల్ల ఆయా అనుభూతులను పొందలేకపోతున్నాడు. కావున మనము భారమని వదిలించుకోవాలని భావించకుండా ఆనందం, సంతృప్తి కలిగించే విషయాలనే గుర్తించాలి. నేను ముందు తెలిపినట్లు కొందరు రాత్రి సమయం ఎక్కువగా ఉన్నప్పుడు ఫజర్ నమాజ్‌కు వస్తూ ఉంటారు. కానీ నేడు రాత్రులు చిన్నవి అవుతున్నందున ఫజర్ నమాజ్‌కు రావడం లేదు. అలాంటి వారు ఆ మాధుర్యాన్ని పొందుటకు ఆసక్తి కనబరిచినప్పుడే మిగిలిన నమాజ్‌ల పట్ల జాగ్రత్త పడుదురు.

హజ్రత్ మసీహ్ మౌఊద్ (అ) నమాజులల్లో మధురానుభూతి, ఆనందపు అంశాన్ని వివరిస్తూ, ఇలా తెలిపిరి. అల్లాహుతాలా నమాజ్‌లో పెట్టిన మాధుర్యం, సంతోషం, ప్రజలకు తెలియనందు వల్ల వారు నమాజ్‌లల్లో అలసత్వాన్ని, అనాసక్తిని ప్రదర్శించుచున్నారు. అందుకు గల కారణం వారు దానిని అనుభవించలేరు. పట్టణాలలో గ్రామాలలో ఎక్కువగా ఈ అలసత్వం అనాసక్తి కనిపిస్తాయి. 50% మంది కూడా తమ ప్రభువు ముందు పూర్తి వినయ, విధేయతలతో తలవంచరు. ఇక్కడ ఆ మాధుర్యం వారికి ఎందుకు తెలియదన్నదే ప్రశ్న. వారు దానినెప్పుడూ ఆస్వాదించలేదు. ఒక్కోసారి మనం పనుల్లో ఉండగానే మోఅజ్జిన్ అజాన్ ఇచ్చినప్పుడు వారు దానిని వినటానికి కూడా ఇష్టపడరు. వారి హృదయాలు నమాజ్‌కు వెళ్లాలా..? అని దు:ఖిస్తాయి. లేదా అజాన్ అవుతుంటే శ్రద్ధ చూపరు. అటువంటి వారిపై చాలా విచారము. ఇక్కడ కొందరి దుకాణాలు మస్జిద్ ప్రక్కనే ఉన్ననూ, వారెప్పుడూ నమాజ్‌కు వెళ్లరు. కావున నేను తెలుపునది ఏమనగా, ఏ విధంగానైతే పండ్లలో మరియు ఇతర సామాగ్రిలో ఏ అనుభూతినైతే ప్రసాదించావో, నమాజ్, ఆరాధనల్లోనూ అదే మాధుర్యాన్ని రుచి చూపించమని అత్యంత విరహం, వినమ్రతలతో అల్లాహుతాలాతో దూఆలు చేయాలి అని తెలిపినారు. (తినే పండ్లలో, ఇతర వాటిలోని రుచిని చూపించినట్లే నమాజ్ రుచిని చూపించమని వేడుకోవాలి.) ఇలా తెలిపినారు. తిన్నవి గుర్తుంటుంది. ఒక వ్యక్తి ఏదైన సౌందర్యాన్ని ఆనందంగా చూసినచో వానికి బాగా గుర్తుంటుంది. అలాగే ఏదైన కురూపి, అంద వికారాన్ని చూసినచో దాని శరీర సమేతంగా సాక్షాత్కరమవుతుంది. సౌందర్యము, అంద వికారము రెండు గుర్తుంటాయి కానీ, శ్రద్ధ, ఆసక్తి కనబర్చనిచో ఏది గుర్తుండదు. ఇలాగే నమాజ్‌లు చదవని వారి దృష్టిలో నమాజ్‌ను ఒక పన్నుగా భావిస్తారు. విశ్రాంతిని, పలు రకాల సుఖాలను వీడి, అనవసరంగా ఉదయాన్నే మేల్కొని నమాజ్ చేసుకొవాలి. వాస్తవంగా వారికి దీని పట్ల ఆసక్తి లేదు. దానిని అర్థం చేసుకోలేదు. నమాజ్‌లో గల రుచి, సంతృప్తి వారికి తెలియనప్పుడు అవి వారికి ఎలా లభిస్తాయి. ఇలా తెలిపినారు. ఒక తాగుబోతు, మధ్యపానం సేవించేవాడు మత్తు వచ్చే వరకు పెగ్గుపై పెగ్గు త్రాగుటను గమనిస్తే, వివేకులు, బుద్ధిగలవారు దీనిలో లాభాన్ని పొందవచ్చు. తాగుబోతు ఉదాహరణలోనైనా ఒక వివేక వంతుడైన మనిషి లాభాన్ని పొందవచ్చు. ఆ లాభమేమనగా...! క్రమం తప్పకుండా, విధిగా నమాజ్‌లు చదవాలి. నమాజ్‌లోని మాధుర్యాన్ని పొందే వరకు విధిగా నమాజ్‌లు చేస్తూ, అల్లాహుతాలాతో దుఆలు చేయాలి. ఏ విధంగానైతే మధ్యం సేవించువాని మదిలోగల ఆనందాన్ని పొందుటయే వారి లక్ష్యమవుతుందో, అదే విధంగా నమాజ్‌లోని మాధుర్యాన్ని దృష్టిలో ఉంచుకొని దాన్ని పొందేందుకు ఆవేదన, ఆత్రుతతో కృషి చేసినప్పుడు ఒక దుఆ జనించి, అందులోనే మాధుర్యాన్ని రుచిని చూపిస్తుంది. ఆ అనుభూతి లభిస్తుందని నేను ఖచ్చితంగా చెప్పవచ్చును. మరియు నమాజ్ వల్ల కలిగే లాభాలను దృష్టిలో ఉంచుకొని, చదవాలి. సత్కార్యములు, దుష్కార్యములను దూరం చేస్తాయి. కావున ఆ సత్కార్యముల అనుభూతులను మదిలో ఉంచుకొని సత్యవంతుల ఉపకారం చేయువాని నమాజ్ ప్రాప్తించాలని దుఆచేయాలి. అనగా సత్కార్యాలు లేదా నమాజ్ దుష్కార్యాలను దూరం చేస్తున్నదని తెలుపుట లేదా..? మరో చోట నమాజ్‌లు అశ్లీలమును దూరం చేస్తాయని తెలిపినాడు. కొందరు నమాజ్ సలుపుతున్నప్పటికీ దుష్కార్యములు చేయుటను మనము గమనిస్తూనే ఉంటాము. అనగా బహాటంగా నమాజ్ చదువుతున్నప్పటికీ దుష్కార్యములు కూడా చేస్తుంటారు. అందుకు కారణమేమనగా నమాజ్‌ను వారు పూర్తి శ్రద్ధతో చదవడం లేదు. నిజాయితీగా మనస్ఫూర్తిగా నిష్టతో నమాజ్‌లు చదవకుండా కేవలం సాంప్రదాయంగా అలవాటు ప్రకారం వంగిలేస్తున్నారే తప్ప.. మనసును లగ్నం చేయడం లేదు. అల్లాహుతాలా వీటిని సత్కార్యములుగా పేర్కొనలేదు. వారి ఆత్మ మరణించినది. అయినప్పటికీ ఇక్కడ అహ్‌సానల్ అను పదము వాడబడినదే తప్ప స్వలాత్ అని కాదు. అందుకు కారణమేమనగా...! నమాజ్ ప్రత్యేకత, విశిష్టత, గొప్పదనాన్ని వివరించడమే లక్ష్యము. నిజాయితీతో చేయు నమాజ్‌యే దుష్కార్యములను దూరం చేయును. అట్టి నమాజ్‌లు ఖచ్చితంగా దుష్కార్యములను దూరం చేస్తాయి. ఇదే నమాజ్ సారం మరియు ఆత్మ దుఆయే. అది తనలో మధురానుభూతిని కలిగి ఉంటుంది. (మల్ఫూజాత్ సంపుటి1, పుట 162)

నమాజ్ వివిధ స్థితుల తత్వము, వాటి వల్ల మనకు కలగాల్సిన ప్రభావాన్ని గూర్చి వివరిస్తూ ఒక చోట ఇలా తెలిపినారు. నమాజ్‌లో ప్రవర్తన మరియు వాక్కు రెండు ఏకం కావలయును. అనగా తమలో నమాజ్ స్థితి స్థాయిని మరియు భావాన్ని కల్పించుకోవాలి. మానవుడు అల్లాహుతాలా ముందు నిలబడి మాట్లాడుతున్నానని స్పృహను కలిగి వుండాలి. కొన్ని సందర్భాలలో స్వరూపం ప్రతి బింబిస్తుంది. కొన్ని సందర్భాలలో ఆ పరిస్థితి కనిపిస్తంది. దానినే ప్రతిరూపం అంటారు. చూసే వారికి వీరు దీనిని కోరుకుంటున్నారని తెలిసే విధంగా మన రూపాన్ని పెడతారు. అలాగే నమాజ్‌లోను అల్లాహు ఆజ్ఞాయే ప్రతిబింబించాలి. అల్లాహుతాలా నమాజ్‌లోని వివిధ స్థితుల ద్వారా మానవుల్లో ఒక స్వరూపాన్ని ఏర్పాటు చేయాలని ఆకాంక్షిస్తున్నాడు. నమాజ్‌లో నోటి ద్వారా ఏ విధంగానైతే పటిస్తామో దానినే మన అవయవాల కదలికల ద్వారా చూపబడుతుంది. నమాజ్‌లో మనం చదివే దానితో పాటు మన ప్రవర్తనలోను వ్యక్తం కావాలి. మానవుడు నిలుచోని, కీర్తించుచు, స్మరించుటను ఖాయామ్ అంటారు. తస్‌బీహ్, తహ్‌మీద్‌కు కీర్తించబడుటకు, స్మరించుటకు తగిన స్థితియే ఖాయామ్ అని ప్రతి వ్యక్తికి తెలుసు. అప్పుడు ప్రతి మనిషి అల్లాహుతాలా ఎదుట తస్‌బీహ్, తహ్‌మీద్ మరియు హమ్‌ద్ సనా నిలుచునే చేస్తాడు. చక్రవర్తుల ముందు కూడా నిలబడే

కీర్తించడం జరుగుతుంది. అందుకే భౌతికంగా ఇచ్చట ఖాయామ్‌ను ఏర్పాటు చేయడం జరిగినది. మరియు నోటి ద్వారా కీర్తి ఆలాపనలను ఏర్పరిచినాడు. అనగా అల్లాహుతాలా ముందు ఆధ్యాత్మికంగా నిలబడి సూరహ్ ఫాతిహా పఠిస్తూ, హమ్‌ద్ సనా చేస్తున్నాడు. ఆ ఆధ్యాత్మిక ఖాయామ్ ప్రభావం మానవుని హృదయంలోనూ కనిపించాలి. ఒక విషయంపై స్థిరంగా ఉంటూ ప్రశంసిస్తాడు. నిజాయితీగా ప్రశంసించే వారు ఒక నిశ్చిత అభిప్రాయంతో ఉంటారు. అనర్హ ప్రశంసలు ఉండవు. ఒక మనిషి ఎవరినైనా నిజాయితీగా ప్రశంసించినచో వారిని అంగీకరించిన తరువాతే ప్రశంసించును. అల్‌హమ్‌దు లిల్లాహ్ అనే వారు సర్వ సంకీర్తనలు అల్లాహ్ తాలాకే చెందుతాయని మనస్ఫూర్తిగా స్వీకరించినప్పుడే అల్‌హమ్‌దు లిల్లాహ్ అంటారు. అల్లాహ్ తాలాయే సర్వ ప్రశంసలకు అర్హుడు. దీనిని మనస్ఫూర్తిగా నమ్మినప్పుడే ఆధ్మాత్మిక ఖయామ్. అల్లాహ్ తాలాయే సర్వ ప్రశంసలకు అర్హుడని సర్వ సంకీర్తనలు ఆయనకే చెందుతాయని, ఆయన ఘనతనే కీర్తించాలి. ఆయన తప్ప మరెవరూ ప్రశంసలకు అర్హులు కారని మనస్ఫూర్తిగా గుర్తించినప్పుడు చేతులు కట్టుకొని నిలబడడం కాకుండా మనసు కూడా లగ్నమైనందు వల్ల అది ఒక అధ్మాత్మిక ఖయామ్ అవుతుంది. ఎందుకనగా మనసు లగ్నం చేసినందుకే నిలిచినట్లు భావిస్తారు. ఆధ్మాత్మిక ఖయామ్ లభించుటకు స్థితి ప్రకారం నిలిచియున్నాడు. అతడు తన మనస్ఫూర్తిగా నిలిచినట్లు భావించబడును. రుకూలో 'సుబ్‌హాన రబ్బియల్ అజీమ్' ప్రవిత్రుడైన నా ప్రభువు గొప్పవాడు అంటాడు. ఎవరి ఘనతనైతే అంగీకరించిన తరువాత ఆ ఘనత వారి ముందు వినయంతో మోకరిల్లినట్లు చేయునో ఆ ఘనత రుకూను కోరుకుంటుంది. అందు చేత సుబ్‌హాన రబ్బియల్ అజీమ్ అని పలుకుతూ మోకరిల్లును. నోటితో అల్లాహ్ తాలా ఘనతను అంగీకరించి, ఆయన పవిత్రతను కొనియాడుతు మానవుడు వెంటనే రుకూలోకి వెళ్లి లేవడం జరుగుతుంది. ఇలా మాటతో పాటు చేసి చూపుతాడు. అనగా ఆ మాట నోటి నుండి వెలువడగానే మోకరిల్లే స్థితి కాబట్టి మోకరిల్లును.

సుబ్‌హాన రబ్బీయల్ ఆలా ఘనత గల నా ప్రభువు పవిత్రుడు. సుబ్‌హాన ఘనతకు ఆచరణ రూపము. అది సుబ్‌హానను కోరుతుంది. అల్లాహ్ తాలా పవిత్రతను, ఘనతను కొనియాడుటకు ఔన్నత్యాన్ని పొగుడుటకు ఇది అల్లాహ్ తాలా ముందు సజ్‌దాహ్, సాష్టాంగము చేయుటను కోరుతుంది. అందుకే అల్లాహ్ తాలా సజ్‌దాహ్‌ను ఏర్పాటు చేసినాడు. మానవుడు తన భౌతిక స్థితి ప్రకారం సజ్‌దాహ్ చేసినాడు. అనగా అల్లాహ్ తాలా ఘనత పవిత్రత మరియు వైభవాన్ని మనస్ఫూర్తిగా అంగీకరించనట్లే తన తలను భూమిపై పెట్టును. తన మాటలతో పాటు మూడు భౌతిక చర్యలను అనుసరించుతాడు. అన్ని రకాల ఖయామ్‌లు చేసినాడు. శారీరక భాగమైన నాలుక కూడ కీర్తించుటలో భాగస్వామి అయినది. అలాగే మూడో అవయవము కూడా కలదు. అది చేరనిచో నమాజ్ పూర్తి కాదు. అది మనసు. అందుకే మనసును లగ్నం చేయుట అనివార్యము. అల్లాహ్ తాలా గమనించును. నిలుచొని ప్రశంసించు చున్నప్పుడు కేవలం శరీరమే కాక, ఆత్మ కూడా నిల్చొని ప్రశంసించుచున్నది. అనగా అల్లాహ్‌కు ఆత్మ స్థితి తెలుసును. శరీరముతో పాటు ఆత్మ కూడా నిలుచొని ప్రశంసించుచున్నదని, కీర్తించుచున్నదని లేదా సజ్‌దహ్ చేస్తున్నదని అతడు గమనించును. మరియు సుబ్‌హానరబ్బియల్ అజీమ్ అందురు. అల్లాహ్ తాలా ఘనతను అంగీకరించుటయే గాక వంగినాడు. అతనితో పాటు ఆత్మ కూడా వంగినదని అతడు గమనించును. మూడోసారి అల్లాహ్ ఎదుట సాష్టాంగం చేస్తున్నాడని గమనించును. ఆయన ఘనత, కీర్తిని గుర్తించినందు వల్లనే ఆత్మ కూడా వెంటనే అల్లాహ్ ఆస్థానంలో పడిపోవును. అనగా శరీరముతో పాటు ఆత్మ కూడా సాష్టాంగములోకి వెళ్లును. ఈ పరిస్థితి వచ్చేంత వరకు సంతృప్తి చెందకుము. ఎందుకనగా యుకీమూనస్సలాతకు ఇదే సరియైన అర్థము. ఈ స్థితి ఎలా కలుగుతుంది. అనగా అందుకు సమాధానం ఏమనగా.! నమాజ్‌ను క్రమం తప్పకుండా చదువుము. ఆటంకాలు, సందేహాలపై ఆందోళన చెందకుము. నమాజ్‌లో ఆటంకాలు, సందేహాలు కలుగుతాయి. వాటి పట్ల ఆందోళన చెందరాదు. విధిగా నమాజ్ చేయండి. ప్రారంభంలో సందేహాలతోనూ, సంశయాలతోను ఖచ్చితంగా సంఘర్షణ జరుగుతుంది. మానవునికి ప్రారంభంలో సందేహాలు, సంశయాలు ఆటంకాలతో ఘర్షణ జరుగుతుంది. షైతాన్ దాడులు చేస్తుంది. షైతాన్‌తోను ఈ సంఘర్షణ కొనసాగుతుంది. దీనికి విరుగుడు ఏమనగా సాధ్యమైనంత సహనం, స్థిరత్వంతో అల్లాహ్ తాలాతో దుఆలు చేస్తే, తుదకు నేను తెలిపిన స్థితి కూడా తప్పక కలుగుతుంది. (మల్ఫూజాత్ సంపుటి1, పుట 433,435)

కానీ ఇందుకు నిరంతరం శ్రమించాలి. ఇది మానవునిలో కలిగినచో అల్లాహ్ తాలా తన దాసుని వద్దకు పరిగెత్తుకు వస్తాడు. అల్లాహ్ తాలా అనుగ్రహము అతనికి లభిస్తుంది. కానీ చాలా మంది ఈ వాస్తవాన్ని అర్థం చేసుకోక తొందరపడి అల్లాహ్ తాలాను వదిలివేస్తారు. లేదా అతని విశిష్టతను అవసరాన్ని సరిగ్గా గుర్తించక ప్రాపంచికుల వైపు పరిగెడుతారు. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇలా తెలిపిరి. ఇదే అసలైన నమాజ్. ఇది దుఆలతోనే లభిస్తుందని గుర్తుంచుకోవాలి. అల్లాహ్ తాలాను వీడి ఇతరులను ఆర్జించుట విశ్వాస స్థాయికి పూర్తి విరుద్ధము. ఎందుకనగా ఈ స్థాయి కేవలం అల్లాహ్‌కే చెందుతుంది. సాధారణంగా సహాయ సహకారాలను అటుంచినచో, దేనినైతే కేవలం అల్లాహ్ తాలాను ఆర్జించాలో వాటిలో అల్లాహ్ తాలాను వదిలి ఇతరులపై ఆధారపడుట, ఆశపడుట చాలా తప్పుడు విధానము. మానవుడు కేవలం అల్లాహ్ తాలా వానిగా మారి, ఆర్జించనంత వరకు, వేడుకొన నంత వరకు వారు నిజమైన ముసల్మాన్, సత్య విశ్వాసి, సత్య ధార్మికుడు అనబడుటకు అర్హుడు కాదని గుర్తుంచుకోగలరు. మానవుని అంతరంగికం, బహిర్గతము సమస్త శక్తులన్ని అల్లాహ్ తాలా ఆస్థానంలోనే పడియున్నాయి. ఇదే ఇస్లాం వాస్తవికత. ఏ విధంగానైతే ఒక పెద్ద ఇంజను పెట్టెలన్నింటిని నడిపిస్తుందో, అదే విధంగా మానవుడు తన ప్రతి చర్య సుఖాన్ని అనంత శక్తివంతమైన ఇంజను కిందికి తీసుకురానిదే వారు అల్లాహు తాలా దైవత్వాన్ని ఎలా అంగీకరిస్తారు. మరియు వారు "ఇన్నీ వజ్జహతు వజిహియ లిల్లజీ ఫతరీ స్సమావాతి వల్ అర్జ" అన్నప్పుడే నిజమైన విశ్వాసిగా పరిగణింపబడుతాడు. ఎలాగైతే నోటితో పలుకుతున్నాడో అలాగే అల్లాహ్ వైపు ముఖం తిప్పుకున్నచో నిస్సందేహంగా వారు ముస్లిములు విశ్వాసి, ఆరాధకుడు అవుతాడు. కానీ ఎవరైతే అల్లాహు తాలాను వదిలి ఇతరులను ఆర్జిస్తూనే ఇటు కూడా మోకరిల్లుతాడో (అనగా ఒకవైపు అల్లాహ్‌ను ఆరాధిస్తూ, మరో వైపు ఇతరులను కూడా ఆరాధించినట్లుగా అర్థము. అల్లాహ్‌కు సాటిని కల్పించుచున్నాడు.) అలాంటివారు చాలా దురదృష్టవంతులని గుర్తుంచు కోవాలి. అలాంటి వారు కపటంతో భౌతికంగా నిలువలేని రోజు రాబోవుతున్నది. (అనగా అల్లాహ్ తాలా అతనికి దూరమవుతాడు. ఆ రోజు కపటంతో అల్లాహ్ వద్దకు రాలేడు.) నమాజ్‌ను వదులుటకు సోమరితనాన్ని ప్రదర్శించుటకు మరొక కారణం ఏమనగా, అల్లాహ్ తాలాను వదిలి ఇతరుల ముందు మోకరిల్లుచున్నచో, ఆత్మ, హృదయ శక్తులు ఏ విధంగానైతే ఒక చెట్టు కొమ్మల వలే ఒక వైపు బయటకు వచ్చి అటు వైపే పెరిగి పెద్దవై, అటే నిలుస్తాయి. అలాగే అల్లాహ్ తాలా నుండి వ్యతిరేకత మనసులో వైరుధ్యం ఏర్పడి అతన్ని రాయిగా మార్చి వేస్తుంది. చెట్ల కొమ్మలను ఒక వైపు కట్టినచో, అది అటువైపే పెరుగును. అదే విధంగా మానవుడు స్థితులను మానవుడు సైతం ఒక వైపు మ్రోకరిల్లినచో, దాసుని వైపే వెళ్లిపోతాడు. ఇలా హృదయంలో అల్లాహ్ పట్ల వ్యతిరేకత కలుగుతుంది. ఒక వైపు వంగిన కొమ్మలు ఏ విధంగానైతే మరో వైపు వంగవో అదే విధముగా మనసు మరియు శరీరము రోజు రోజుకు అల్లాహ్ తాలా నుంచి దూరమవుతాయి. అందుచేత మానవుడు అల్లాహ్ తాలాను వదిలి ఇతరులను ఆర్జించుట చాలా అపాయకరమైన మరియు మనసును కుదిపివేసే విషయం. అందుచేత తరతరాలు అలవాటుగా మారుటకై నమాజును విధిగా చేయుట అనివార్యము. అల్లాహ్‌పై దృష్టి సారించనిచో సర్వలాభాలు పొందే --- ఆ పరిస్థితి మానవునిలో ఏర్పడి నెమ్మది నెమ్మదిగా ఒక ప్రకాశానికి మాధుర్యానికి వారసుడు అవుతాడు. ముందు కృషి చేసి, నమాజ్ చదవాలి. నెమ్మది నెమ్మదిగా అలవరుచుకొని కేవలం అల్లాహ్ తాలా ముందు మోకరిల్లినచో అల్లాహ్ తాలా అనుగ్రహ వారసుడవుతాడు. నేను మరో సారి ఈ విషయాన్ని హెచ్చరిస్తున్నాను. అల్లాహ్‌ను వదిలి ఇతరుల వైపు మళ్లుటలో గల చెడులను వివరించుటకు నాకు పదాలు లభించకపోవుట విచారకరము. ఇతరుల దగ్గరకు వెళ్లి కోరికలు కోరుట అల్లాహ్ తాలా ఉద్రేకాన్ని రెచ్చగొడుతుంది. ఇది ప్రజల నమాజ్ అవుతుంది. కావున ఆయన వీరితో తప్పుకొని వారిని దూరం చేస్తాడు. ఈ విషయాన్ని ఒక ఉదహారణతో వివరిస్తాను. ప్రపంచ ఉదాహరణ ద్వారా ఆ విషయాన్ని మీకు అర్థమయ్యే విధంగా వివరిస్తాను. ఒక స్వాభిమానం గల భర్త తన భార్య ఇతరులతో అక్రమ సంబంధాన్ని పెట్టుకొనుటను భరించలేడు. అలాంటి పరిస్థితుల్లో ఆమెకు మరణ దండన విధించాలని

భావిస్తాడు. కావున ఆరాధన దుఆ అల్లాహ్ తాలాకే చెందుతాయి. అల్లాహ్ తాలా ఇతరులను ఆరాధించుట దైవంగా భావించి, కోరికలు కోరుట ఇష్టపడదు. కావున గుర్తుంచుకోండి. ఇతరులను ఆరాధించుట అల్లాహ్ నుండి దూరమగుటయే, నమాజ్ లేదా ఏకేశ్వరోపాసం ఏదైన ఏకేశ్వరోపాసనమునకు ఆచరణ రూపమే నమాజ్. అందులో నిష్ఠా, విలీనం, మనస్సు మరియు నిజ విశ్వాస హృదయం లేకపోతే శుభరహితంగాను, నిరుపయోగంగా మారుతుంది. కొందరు మేము చాలా రోధించాము. అధికంగా నమాజ్ చేశాము. అయినా కూడా మేము ఎలాంటి ప్రయోజనాన్ని పొందలేక పోయామని వాపోవుదురు. ఇలాంటి వారి మాటలను ఖండించుతూ హజ్రత్ మసీహ్‌మౌవూద్ అలైహిస్సలామ్ ఇలా తెలిపిరి. అల్లాహ్ తాలా ఆస్థానంలో రోధించడం వల్ల వేడుకోవడం వల్ల ఏ ప్రయోజనం చేకూరదని కొందరు అంటుంటారు. వారి మాటలు సరియైనవి కావు. మరియు అసత్యమైనవి. ఇలాంటి వారే దేవుని దైవత్వంపై అతని సుగుణాలపై అతని శక్తి సామర్థ్యాలపై విశ్వాసాన్ని కలిగి యుండరు. ఒక వేళ వారిలో స్వచ్ఛమైన విశ్వాసం ఉన్నచో వారిలా మాట్లాడుటకు వారికి ధైర్యం వచ్చేది కాదు. ఎప్పుడైనా ఎవరైనా అల్లాహ్ సన్నిధిలో చేరుకొని స్వచ్ఛమైన క్షమాపణలతో అతని ముందు ప్రాధేయపడినచో అల్లాహ్ అతనిపై ఎల్లప్పుడు తన అనుగ్రహమును చూపించును. ఎవరో ఒకరు సత్యాన్ని పలికారు. (ప్రేమించేవారిని పలకరించలేని ప్రియుడు ఉండి ఏమి లాభం. ఓ వ్యక్తి.! నీకు బాధ లేదు. వైద్యుడు ఇక్కడే ఉన్నాడు.) నీవు స్వచ్ఛమైన హృదయంతో అతని సన్నిధికి చేరవలెనని అల్లాహ్ తాలా కోరుకుంటున్నాడు. నిబంధన ఏమిటనగా..! అతనికి అనుగుణంగా నీ ప్రవర్తనలో మార్పు తెచ్చుకొనుము. దేవుని సన్నిధికి చేరవేయు స్వచ్ఛమైన అభిమానము నీలో కలిపించుకొనుము. దేవునిలో అత్యంత అద్భుతమైన శక్తులున్నాయని నేను పదే పదే తెలుపుచున్నాను. అతనిలో అనంత శుభములు అనుగ్రహములు గలవు. కానీ వాటిని తిలకించుటకు వాటిని పొందుటకు అభిమాన నేత్రాలనే తయారు చేసుకో. ఒక వేళ స్వచ్ఛమైన అభిమానమున్నచో అల్లాహ్ తాలా చాలా దుఆలను స్వీకరించుతాడు. మరియు సహకరించుతాడు.

(మల్ఫూజాత్ సంపుటి:1, పుట 352, 353)

కావున అల్లాహ్ తాలా మన దుఆలను ఆమోదించు విధముగా మనము మన స్థితిగతులను మార్చుకోవలయును. అల్లాహ్ తాలా మా దుఆలను స్వీకరించడం లేదని ఎవరైతే నిందలు వేయుదురో వాస్తవానికి వారు ప్రతి రోజు కనీసం ఐదు పర్యాయముల నమాజులు సరిగా చదవని వారు, ప్రపంచ పరంగా సమస్యలు ఎదురైనప్పుడు మాత్రమే వారికి నమాజ్ జ్ఞప్తికి వచ్చును. మీరు నా ఆజ్ఞలను అమలు పరచినచో నేను తప్పకుండా మీ దుఆలను ఆలకించుతానని అల్లాహ్ తాలా తెలుపుచున్నాడు. కావున మనలో ప్రతి ఒక్కరు తమకు తాము అల్లాహ్ ఆజ్ఞలను పాటించుచున్నామా ? లేదా ? అని పరిశీలించుకోవలెను. ఒక వేళ అతనిపై ఎవరికైనా ఏదైన అనుమానం ఉన్నచో, వారిలో ఎందరు అల్లాహ్ యొక్క ఏడు వందల ఆజ్ఞలను తూ.చ. తప్పకుండా పాటించుచున్నారో ముందుగా చెప్పగలరు. ఒక వేళ ఇక్కడ పోటీ పడినచో అక్కడ కూడా పోటీ ఏర్పడును. వీటన్నింటిని పాటించకపోయినను అల్లాహ్ తాలా తన భక్తులపై కరుణను కురుపించుచూ, వారిని క్షమిస్తూ వస్తున్నారు. ఇది కేవలం మనపై అతని ఉపకారము మాత్రమే. వారి మాటల ద్వారానే అనేక దుఆలను స్వీకరించుచున్నాడు. క్రమముగా నమాజ్‌లు సల్పనివారు ఎందరో గలరు. అయినా కూడా వారి దుఆలను స్వీకరించుచున్నాడు. ఇది అల్లాహ్ యొక్క ఉపకారమే. అంతేగాక అల్లాహ్ తాలా దుఆలు చేయకున్ననూ, తన ఇతర సుగుణాల వలన వారికి ప్రయోజనాన్ని చేకూర్చుతున్నాడు. కావున అల్లాహ్ తాలాపై ఎలాంటి అపవాదం ఉండకూడదు. కేవలం మనము అల్లాహ్ తాలా ఆదేశానుసారంగా నడుచుకొనుటకు ప్రయత్నించవలెను. మరియు అతనికి అనుగుణంగా మన ఆరాధనలను నమాజ్‌లను ఇతర బాధ్యతలను నెరవేర్చుటకు ప్రయత్నించ వలెను.

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇలా తెలిపిరి. ఎప్పటి వరకైతే మానవుడు స్వచ్ఛమైన ఏకేశ్వరోపాసనంపై పరిపూర్ణ విశ్వాసాన్ని కలిగియుండడో అప్పటి వరకు అతనిలో ఇస్లాం యొక్క అభిమానం దాని వైభవం స్థిరపడదు. నమాజ్ యొక్క మాధుర్యం, అభిరుచి అతనికి లభించవు. ఎప్పటి వరకైతే చెడు ఆలోచనలను దుష్ట దుర్మార్గ ప్రణాళికలను బూడిద చేయరో గర్వం, అహంకారములను దూరం చేసి, వినయ విధేయతలను అలవర్చుకోరో అప్పటి వరకు దేవుని స్వచ్ఛమైన భక్తునిగా గుర్తింపు పొందలేము. సంపూర్ణమైన దైవారాధనను, నేర్పు ఉత్తమమైన గురువు మరియు శ్రేయస్కరమైన విధానం కేవలం నమాజ్ మాత్రమే. నేను మరల తెలుపునది ఏమనగా ఒక వేళ అల్లాహ్ తాలాతో స్వచ్ఛమైన అనుబంధమును వాస్తవమైన అభిమానమును ఏర్పరచుకోదలచినచో నమాజ్‌ను నిష్ఠతతో సల్పవలెను. కేవలం శరీరమే కాక, నాలుక, ఆత్మ, ఆలోచనలన్నియూ మరియు ఉద్రేకములన్నిటిని ఒకటిగా చేసి, నమాజ్ సల్పుము.

(మల్ఫూజాత్ సంపుటి:1, పుట:170, ఎడిషన్:1985)

మన ఆత్మ, మన ఉద్రేకములన్నియు నమాజ్ హక్కులను నెరవేర్చునట్లుగా మనం మన నమాజ్‌లను సల్పుటకు అల్లాహ్ తాలా మనందరిని అనుగ్రహించుగాక..! ఆమీన్.

నమాజ్ తరువాత నేను ఒక అంత్యక్రియ ప్రార్థనను చదివించెదను. ఈ అంత్యక్రియ ప్రార్థన గౌ॥ అస్గరి బేగం భర్త:కీ॥శే॥ షేక్ రహ్మతుల్లా, కరాచి మాజీ అధ్యక్షుల గారిది. 27 మార్చిన 90 సంవత్సరాల వయసులో కొద్దిపాటి అనారోగ్యముతో వీరు పరమపదించిరి. ఇన్నాలిల్లాహి వఇన్నాఇలైహి రాజీవూన్. వీరి వివాహం 1944 సంవత్సరంలో షేక్ రహ్మతుల్లా గారితో జరిగినది. వారి భర్తకన్నా ముందే 1944లో లాహోర్‌లో 2వ ఖలీఫా చేతిపై బైఅత్ చేయు అదృష్టమును పొందిరి. జీవితాంతం వారు ఖిలాఫత్‌తో తన బైఅత్ ఒప్పందమును చాలా స్వచ్ఛతతో, విశ్వాసముతో పూర్తి చేసిరి. వారి పిల్లలకు కూడా ఖిలాఫత్‌తో ఎల్లప్పుడు అనుబంధాన్ని అంటిపెట్టుకొని యుండవలెనని హితోపదేశం చేసేవారు. ఖిలాఫత్ వల్ల వీరికి చాలా గౌరవము కలదు. యం.టి.ఎ. ఆరంభమైన నాటి నుండి దానిని తిలకించుటయే ప్రియమైన చర్యగా భావించే వారు. వీరు వస్సియత్ కూడా చేసిరి. చాలా సహనం, కృతజ్ఞతతో దుఆలు చేయుచు తహజ్జుద్ నమాజ్ సల్పుతూ మరియు నమాజ్‌లను, ఉపవాసాలను క్రమం తప్పకుండా ఆచరించేవారు. ప్రతి రోజు పవిత్ర ఖురాన్ పారాయణం చేసేవారు.

వారి భర్తకు కరాచీలో సేవ సేయు భాగ్యము కలిగినప్పుడు తన భర్తతో పాటు చాలా ఉత్సాహంగా వీరు కూడా జమాత్‌కు సేవలందించిరి. ఆతిథ్య సేవలలో ఎల్లప్పుడు ముందుండేవారు. షేక్ గారు కరాచీకి అధ్యక్షులుగా బాధ్యతలు నిర్వహించుచున్నప్పుడు వీరి వద్దకు వచ్చే అనేక మంది అతిథులకు అతిథి మర్యాదలు చేసేవారు. రెండవ ఖలీఫా, మూడవ ఖలీఫా, నాల్గవ ఖలీఫాలకు కూడా అతిథి మర్యాదలు చేయు భాగ్యమును పొందిరి. 1950లో ఒకసారి జమాఅత్‌కు ఆర్థిక సమస్యలు ఎదురైనప్పుడు ఆ సమయంలో రెండవ ఖలీఫా గారు ఆర్థిక త్యాగానికి ముందుకు రావాల్సినదిగా కోరినప్పుడు వీరు ఆర్థిక పరంగా కూడా చాలా త్యాగాలను చేసినారు. షేక్ గారు వారి సంపాదనలో అధిక భాగమును జమాఅత్ కొరకు వెచ్చించేవారు. ఆ సమయంలో వీరు కూడా చాలా వరకు ఆర్థిక సహాయం అందించారు. సాధారణమైన జీవితాన్నే ఇష్టపడేవారు. భోగభాగ్యాలకు దూరంగా ఉండేవారు. పిల్లలను ఖలీఫా గారికి లేఖలు రాయవలెనని ఎల్లప్పుడు ప్రోత్సహించేవారని, వారి కుమారుడు తెలిపినాడు. వీరికి ఐదుగురు కుమారులు, ఇద్దరు కుమార్తెలు. మొత్తం 43 మంది మనవలు, మనమరాళ్లు గలరు. వీరి యొక్క కుమారుడు డాక్టర్ నసీం రహ్మతుల్లా గారు అమెరికా జమాత్ ఉపాధ్యక్షులుగా మరియు www.alislam.org వెబ్‌సైట్‌కు అధికారిగా బాధ్యతలు చేపట్టుచున్నారు. అదే విధంగా వారి యొక్క అల్లుడు రహ్మాని గారు చాలా కాలం నుండి సెక్రటరీ వసీయ్యత్‌గా బాధ్యతలు చేపట్టుచున్నారు. వారి శ్రీమతి కూడా వారి వార్డులో ఆర్థిక సెక్రటరీగా మరియు ఇతర సేవలను కూడా అందించుచున్నారు. కీ॥శే॥ గారి మరో కుమారుడు షేక్ ఫర్‌హతుల్లాగారు పాకిస్థాన్‌కు చెందిన ఫైసలాబాద్‌లో ఉపాధ్యక్షులుగా ఉన్నారు. అల్లాహ్ తాలా కీ॥శే॥ల వారికి ఉన్నతమైన స్థానమును కల్పించుగాక. వారి సంతానాన్ని కూడా జమాఅత్‌తో ఖిలాఫత్‌తో ఎల్లప్పుడు అనుబంధాన్ని కొనసాగించే అవకాశంను కల్పించుగాక! ఆమీన్. ❖❖❖

ప్రొ॥ ముహమ్మద్ సలీమ్
9949356387
9949146660
Love for All Hatred for None
మస్రూర్ హోటల్
టీ, టిఫిన్, మీల్స్, చికెన్ బిర్యాని, ఫాస్టు ఫుడ్ లభించును.
నాయుడు పెట్రోల్ పంపు, ఖమ్మం రోడ్, వరంగల్, తెలంగాణ
అన్ని కంపెనీల సెల్ రిచార్జ్‌లు చేయబడును.

EDITOR
SYED RASOOL NIYAZ
SUB EDITOR: MOHAMMAD AKBAR
Mobile. :(+91) 9948692101
e-mail :badartel001@gmail.com
website:www.akhbarbadrqadian.in
:www.alislam.org

Title Code: PUNTEL00001
The Weekly **BADAR** Qadian బదర్ వార పత్రిక ఖాదియాన్
Distt: Gurdaspur (Pb.) INDIA Qadian - 143516
Vol.1. Thursday 19 May 2016 Issue No.11

MANAGER
NAWAB AHMAD
Mobile. : (+91) 94170-20616
Tel : (+91)-1872-224757
e-mail :managerbadrqnd@gmail.com
ANNUAL SUBSCRIPTION: Rs.300/-

(2వ పేజి తరువాత) పాద్రీలకు చెప్పిరి. మంత్ర తంత్రము చేయువారి వద్దకు పోయిరి. కాని ఫలితము దక్కలేదు. ఒక సారి ఇట్లనిరి. నేను క్రైస్తవుడను. కాని దుఆల పరంగా క్రైస్తవ మతం మీద నమ్మకం సడలిపోయినది. మీరు దుఆ చేయుదురు, దేవుడు ఆమోదిస్తాడని మీ గురించి నేను వన్నాను. మీ ఇమామ్ గారికి ఇదంతా వ్రాసి పంపి, మేము ఆపదలో చిక్కుకున్నాము, ఆమె కొరకు దుఆ చేయగలరని తెలుపగలరు. వారు వారి దుఆ ఉత్తరము నాకు తెలిపినారు. ఇలా ఎందుకు జరిగినదో నాకు తెలియదు. మీకు బాలుడు కలుగునని నేను వారికి సమాధానము వ్రాసినాను. చాలా అందమైన, సుదీర్ఘ ఆయువు పొందు బాలుడు పుట్టును. అనంతరం భార్య గర్భము దాల్చినప్పుడు బాలుడే కాదు భార్య కూడ మరణించునని వైద్యులు చెప్పిరి. బాలుడు ఇప్పుడు యున్న స్థితి వలన మీ భార్య ప్రాణానికే ముప్పు యున్నది. కనుక ఈ గర్భము వృధా చేయమని అనిరి. ఇది అసంభవం. అహ్మదియ్య జమాఅత్ ఇమామ్ ఉత్తరము వచ్చినది. నా భార్యకు ఎలాంటి నష్టము కలుగదు. నా కుమారునికి కూడ ఎలాంటి నష్టము జరగదు. వారు ప్రతి వారం వచ్చి దుఆ కొరకు గుర్తు చేయించేవారు. ఈ విధముగా అల్లాహ్ తఆలా వారికి అందమైన, ఆరోగ్యకరమైన బాలున్ని ప్రసాదించెను. వారి భార్య కూడ మంచి ఆరోగ్యముతో యున్నారు. నాకు గుర్తున్నంత వరకు వారికెలాంటి బాధ కలుగలేదు. వారి టెలిగ్రామ్ ఇక్కడికి ఇట్లు వచ్చెను. --- అనగా దేవుడు నాకు గంతులు వేయుచున్న బాలున్ని పుట్టించెను. నా హస్తము పైన బైఅత్ చేయాలని వారు కోరుచుండిరి. అందుకే ఆలస్యము చేసిరి.” (జమీమా మాసపత్రిక ఖాలిద్ రబ్వా 1988)

## హజ్రత్ ఖలీఫతుల్ మసీహిల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తఆలా దుఆ ఆమోద విశ్వాసపూరిత సంఘటనలు

మనము పవిత్రమైన 5వ ఖిలాఫత్ కాలములో నుండి జరుగుచున్నందున ఇది అల్లాహ్ తఆలా శుభము, ఉపకారము మాత్రమే. వారి ఉద్రేకపూరితమైన నాయకత్వములో అహ్మదియ్య బృందము విద్యుత్తు వేగముతో మైదానము తరువాత మైదానమును దాటుచు, గొప్ప గొప్ప లక్ష్యములను దాటుచుపోవుచున్నట్లు మనము స్వయముగా దర్శించుచున్నాము. వారితో దైవ వాగ్దానము --- యున్నది. అనగా ఓ మస్రూర్ నేను నీ వెంట యున్నాను. దేవుడు వారి వెంట యుండడమే అల్లాహ్ తఆలా అసాధారణ రీతిలో వారి బాధాతప్త, దుఃఖకర దుఆలను ఆమోదించుచున్నాడని తెలియుటకు సరిపడ నిదర్శనము. ఇందుకు అహ్మదియ్య జమాఅత్ మొత్తం సాక్ష్యముగా యున్నది. హజ్రత్ అమీరుల్ ముమినీన్ ఖిలాఫత్ ఆరంభము నుండే జమాఅత్ సభ్యులకు దుఆల వైపు సూచించుచున్నారని బాలునికి, వృద్ధునికి, యువకునికి తెలుసు.

ఇదియే కాక అహ్మదియ్య ఖిలాఫపత్ స్వర్ణోత్సవాల విజయము, సఫలము కొరకు దుఆల ఒక ప్రత్యేక కార్యాచరణ రూపొందించిరి. ఇప్పుడు నేను వారి దుఆల ఆమోద కొన్ని సంఘటనలను శ్రోతలకు తెలిపెదను.

7 అక్టోబర్ 2005 రోజును అహ్మదీయులు ఎలా మరచిపోగలరు. పవిత్ర రమజాన్ మాసములో దుష్ట క్రూరులు పాకిస్తాన్ మండీ బహావుద్దీన్ ప్రాంతములో జమాఅత్ మస్జిద్‌లో ఫజర్ నమాజ్ చదువుచుండగా అమాయక అహ్మదీయులపై దౌర్జన్యము చేసిరి. దాని ఫలితముగా సుమారు 20 మంది అమరులై తమ నిజమైన యజమాని వద్దకు చేరుకొనిరి. ఈ విషయము హజ్రత్ అమీరుల్ ముమినీన్ గారికి అందగానే ఎంతో వ్యాకులత, దుఃఖముతో అదే రోజు ఖుత్బా జుమాలో ప్రస్తావించిరి. పీడిత అహ్మదీయుల కొరకు వారు దుఆ చేయుచు ఇట్లనిరి. అల్లాహ్ తఆలా ఈ క్రూరులను స్వయముగా శిక్షించుగాక! వారి పదములు అక్షర రూపం దాల్చినవి. దేవుని ప్రకోపము ఇట్లు ఉప్పొంగెను.

‘విని దేవుని ప్రకోపము ఉప్పొంగినది. అందరిని మ్రింగే విధముగా భూమి పలిగినది.’

మరుసటి రోజు ముజఫ్ఫరాబాద్ ప్రాంతములో ప్రళయ దినమును తలపించు భూకపంము సంభవించి మొత్తం నగరము నాశనమయ్యెను. గ్రామము మొత్తం తలక్రిందులయ్యెను. వేలాది మంది చనిపోయిరి. కోట్లాది కోట్ల నష్టము వాటిల్లెను. ఈ ప్రళయ దినమును తలపించు భూకంపములో అల్లాహ్ తఆలా కృపానుసారము ఒక అహ్మదీ ప్రాణ నష్టము సంభవించలేదు. ఫాతబిరూ యా ఉలిల్ అబ్సార్.

హజ్రత్ ఖలీఫతుల్ మసీహిల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ దుఆ ఆమోద విస్మరించలేని ఒక సజీవ మహిమ. 4 మే 2006 గురువారము. హుజూరె అన్వర్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ తమ పశ్చిమ దేశముల పర్యటనలో భాగంగా ఫిజిలో యుండిరి. రాత్రి సమయం సుమారు 2:30 లేదా 3:00 గం॥లు. రబ్వా, లండన్, ప్రపంచ ఇతర దేశముల నుండి ఫోన్లు వచ్చుచున్నవి. ఇప్పుడు టి.వి. లో ప్రసారమగుచున్న వార్తల అనుసారము ఫిజి వెంట యున్న టోంగా దివిలో పెద్ద సునామి వచ్చినది. ఈ సునామి లక్షలాది మందిని ముంచి వేసిన, ప్రపంచములోని అనేక దేశములను నాశనము చేసిన ఇండోనేషియా సునామి కంటే పెద్దది. ఉ॥ 4.30 గం॥లకు హుజూర్ ఫజర్ నమాజ్ చదివించుటకు బయటికి వచ్చినప్పుడు హుజూరె అన్వర్ సేవలో తుఫాను గురించి నివేదిక అందించినారు. యోగక్షేమాలు తెలుసుకొనుటకు ఫోన్ ద్వారా వచ్చిన సందేశముల గురించి చెప్పనైనది. హుజూరె అన్వర్ ఫజర్ నమాజ్ చదివించిరి. దీర్ఘ సజ్దాలు చేసిరి. దేవుని ఆస్థానములో యాచించిరి. నమాజ్ ముగించుకొని దేవుని మసీహ్ ఖలీఫా జమాఅత్ సభ్యులనుద్దేశించి “బాధ పడకండి! అల్లాహ్ తఆలా అనుగ్రహించును. ఏమి కాదు” అనిరి.

అనంతరం హుజూరె అన్వర్ హొటల్ తిరిగి వెళ్లి పోయిరి. తిరిగి వచ్చిన తరువాత మేము టి.వి.ఆన్ చేయగా ఈ సునామి శక్తి తగ్గుతున్నదని వార్తలు ప్రసారం కావడం మొదలైనది. నెమ్మ నెమ్మదిగా దాని తీవ్రత ముగియుచున్నది. దాదాపు 2 లేదా 2:30 గం॥లలో ఈ సునామి పూర్తిగా అంతమైనదని వార్తలు వచ్చినవి. ఆ రోజు ప్రపంచము ఒక విచిత్ర దృశ్యము చూచెను. రాబోవు కొన్ని గం॥లలోనే లక్షలాది మందిని నాశనము చేసే, మొత్తం ప్రాంతమును భూమి నుండి అంతము చేసియుండే సునామిని వర్తమాన ఖలీఫా దుఆతో కొన్ని గం॥లలోనే అల్లాహ్ తఆలా అంతము చేసెను. ఆ రోజు ఫిజి పత్రికలలో సునామి దాటిపోవుట మహిమ కంటే తక్కువ కాదని వార్తలు ప్రచురించిరి. నేను అల్లాహ్ తఆలా ప్రమాణముతో చెప్పుచున్నాను, ఇందుకు సాక్షిని ఇది వర్తమాన ఖలీఫా దుఆ మహిమతోనే సాధ్యమైనది. కనుక నేడు జమాఅత్ ప్రగతి అహ్మదియ్య ఖిలాఫత్‌తో జోడించబడినవి. ప్రపంచ జీవితము అహ్మదియ్య ఖిలాఫత్‌తో జోడించబడెను.

నేడు అహ్యదియ్య జమాఅత్ ప్రతి సభ్యుడు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఈ పదముల సత్యమునకు సాక్షి. దైవ సాక్ష్యము! నేడు మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఖలీఫాకు సహాయముగా మరొక నాలుక మాట్లాడుచుండగా మనము స్వయముగా మన కనులతో చూచితిమి. తమ చెవులతో వింటిమి. ఖలీఫతుల్ మసీహ్ చేతుల శక్తికి మరొక హస్తము నడుచుచుండగా ప్రపంచము మొత్తం చూచుచున్నది. ప్రపంచములోని పెద్ద పెద్ద పార్లమెంట్ భవనములు ఈ పవిత్ర ఉనికి వెనుక దేవుని హస్తమున్నదని, దేవుని ద్వారా సహాయము పొందుచున్నారని సాక్ష్యమిచ్చుచున్నవి.

కనుక నేడు మనము ఎంతో అదృష్టవంతులము. ప్రతి రోజు మనము మన కనులతో మన ప్రియమైన యజమాని హజ్రత్ అమీరుల్ ముమినీన్ అయ్యదహుల్లాహు తఆలా గొప్ప నాయకత్వములో జమాఅత్ ప్రగతి, విజయముల దృశ్యములను చూస్తున్నాము. నిలబడుము! తమ ప్రతి ప్రాపంచిక, ఆధ్యాత్మిక ప్రగతి కొరకు ఖిలాఫత్ పాదములలో తమ తల వంచుము. ఖలీఫతుల్ మసీహ్ చేతులలో తమ ఉనికిని స్నానము చేయించేవాని చేతిలో భౌతికకాయం యున్నట్లు అప్పగించుము. ఇందులోనే మన ప్రగతికి నమ్మకము గలదు. దుఆ గురించి ఆదేశించుచు ఖలీఫతుల్ మసీహ్ ఇట్లనిరి.

“అతడు నిజమైన వాగ్దానముల దేవుడని గుర్తుంచుకొనుము. అతడు నేడు అతని ప్రియమైన మసీహ్ జమాఅత్‌పై హస్తము వాల్చియున్నాడు. అతడు మనలను ఎన్నడు వీడడు, ఎన్నడు వీడడు, ఎన్నడు వీడడు. గత ఖిలాఫత్‌లలో చేసినట్లు అతడు నేడు తన మసీహ్‌తో చేసిన వాగ్దానములను పూర్తి చేయుచున్నాడు. గతములో ప్రసాదించినట్లే ఇప్పుడు కూడ ప్రసాదించుచున్నాడు, ప్రసాదించును. ఇన్షాఅల్లాహ్. కాని అవసరమున్న విషయమేమనగా ఒకరు అల్లాహ్ తఆలా ఆదేశములను పాటించక స్వయముగా మోసపోకూడదు. తన అంతమును చెడగొట్టుకోకూడదు. దుఆలు చేయుచు అతని వైపు మోకరిల్లుచు, అతని శుభమును యాచించుచు అతని ఆస్థానమున పడి యుండుము. ఈ దృఢమైన కడియమును పట్టుకొని యున్నచో ఎవరు మీకు నష్టము కలిగించలేరు. అల్లాహ్ తఆలా అందరిని అనుగ్రహించుగాక! (ఖుత్బాతె మస్రూర్ సంపుటి 2 పుట 354)

అల్లాహ్ తఆలా సదా మనందరిని ఖిలాఫత్‌తో అనుబంధము కలిగియుండి, ధార్మిక సేవలను చేయుటకు అల్లాహ్ తఆలా అనుగ్రహించుగాక! ఆమీన్.

Printed & Published by: Jameel Ahmed Nasir on behalf of Nigran Board of Badar, at Fazle-Umar Printing Press Qadian, Harchowal Road, Qadian
Distt: Gurdaspur-143516, Punjab, India. And published at office of the Weekly Badar Moh-Ahmadiyya, Harchowal Road P.o:Qadian Distt:Gsp-143516, Punjab.India.Editor: Syed Rasool Niyaz